వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 24, మే 2025 | 16 పేజీలు

# త్రివేణి సంగమంలో భక్త జనం

ఓవైపు వర్షం.. మరోవైపు భక్తి భావం..

- వైభవోపేతంగా 9వ రోజు సరస్వతి పుష్కరాలు...
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా బాస్‌లు



కాళేశ్వరం, ప్రభాతవార్త : సరస్వతి పుష్కరాలు 9వ రోజున పుష్కర స్నానాలు చేసేందుకు భక్తులు శుక్రవారం ఉదయం నుండే త్రివేణి సంగమానికి భారీగా తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుండే భక్తులు పవిత్ర స్నానాల కోసం త్రివేణి సంగమాన్ని అధిక సంఖ్యలో చేరుకున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రహదారులు బురదమయమైనప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తోంది.

## కాళేశ్వరంలో కౌశిక్..



కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో భాగంగా శుక్రవారం హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా సరస్వతి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

కాళేశ్వరం, ప్రభాతవార్త

# స్టాంప్ పేపర్‌ల దందా

- రెట్టింపు ధరలకు విక్రయిస్తున్న స్టాంప్ వెండర్‌లు
- రూ.20 స్టాంప్ పేపర్ రూ.40కి విక్రయం
- ప్రజలను దోచుకుంటున్న స్టాంప్ వెండర్‌లు

2 లో..

# కోటిరూపాయల గంజాయి పట్టివేత..

వరంగల్ క్రైం మే 23 ప్రభాతవార్త : వరంగల్ డివిజన్ ఉర్సు గుట్ట ప్రధాన రహదారి నుండి అక్రమంగా తరలిస్తున్న సుమారు 1,05,38,000 రూపాయలు విలువ గల, అందాజ 210 కిలోలు 760 గ్రాములు నిషేధిత ఎండు గంజాయిని వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు పట్టుకున్నారు. నలుగురు నిందితులు ఒక ట్రాక్టర్, కారు ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.

2లో..



# వరస ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి

- మావోయిస్టులపై కొనసాగుతున్న దాడులు
- మూడు రోజుల్లో 32 మంది మృత్యువాత
- మహారాష్ట్రలో నలుగురు..
- సుక్మా జిల్లాలో ఒకరు మృతి

టార్గెట్ 2026 మార్చి 31ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం. అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడు రోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు.

ములుగు జిల్లా క్రైం బ్యూరో ప్రభాతవార్త

2 లో..

# వరస ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి

## మావోయిస్టులపై కొనసాగుతున్న దాడులు

## మూడు రోజుల్లో 32 మంది మృత్యువాత

## జాగా (గడ్చిరోలి) జిల్లా మహారాష్ట్రలో నలుగురు..

## సుక్మా జిల్లాలో ఒకరు మృతి

**ములుగు జిల్లా క్రైం బ్యూరో :** టార్గెట్ 2026 మార్చి 31ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని బీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రదాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి. తాజా గా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందాడు. మహారాష్ట్ర ఛత్తీస్ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆద్వర్యంలో సి 60 కు చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిం చాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.మృతిచెందిన వారిలో సన్ను మాస పుంగటి బ్రమాగఢ్ ఏరియా కమిటి మెంబర్ సురేష్ వద్దే వింజో కరుణ అనే ఇద్దరు మహిళలు మృతిచెందినట్లు పోలీస్ అధికారులు వెళ్లడించారు.

# త్రివేణి సంగమంలో భక్త జనం

**కాళేశ్వరం, మే 23, ప్రభాతవార్త :**

సరస్వతి పుష్కరాలు 9వ రోజున పుష్కర స్నానాలు చేసేందుకు భక్తులు శుక్రవారం ఉదయం నుండే త్రివేణి సంగమానికి భారీగా తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుండే భక్తులు పవిత్ర స్నానాల కోసం త్రివేణి సంగమాన్ని అధిక సంఖ్యలో చేరుకున్నారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రహదారులు బురదమయమైనప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉదయం సరస్వతి ఘాట్, కాళేశ్వర దేవాలయం, ఆర్టీసీ బస్ స్టాండ్, పూసుపల్లి పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల రాక పెరిగిన నేపథ్యంలో పూసుపల్లిలో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటుచేసి, అక్కడి నుండి దేవాలయం వరకు ఉచిత బస్సు ఏర్పాటు ద్వారా భక్తులను పంపిస్తున్నారు.వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, రవాణా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్ రాహుల్ శర్మ మరియు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పర్యటిస్తూ వాహనాలను క్రమబద్ధీ కరిస్తున్నారు. భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుంటూ భక్తిభావంతో తీర్థయాత్ర కొనసాగిస్తున్నారు. భద్రత, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా యంత్రాంగం రానున్న మూడు రోజులు భక్తులు రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

### కాశీ పండితులచే జరుగుతున్నరస్వతి నవరత్న మాలా హారతి.....

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా, గత ఎనిమిది రోజులుగా ప్రతి రోజు రాత్రి 7:30 గంటలకు సరస్వతి నవరత్నమాలా హారతి కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగుతోంది. దీనిని ప్రసిద్ధి గాంచిన కాశీ పండితులు నిర్వహిస్తున్నారు. గంగా హారతిలో అనుభవం కలిగిన పూజారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహ్వానించి, ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తోంది ఈ హారతి దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగుతుంది. ఇందులో తొమ్మిది ప్రత్యేక హారతులు ఉన్నాయి, ఇవి సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో సాగుతాయి. ప్రతి హారతికి విశిష్టమైన ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలు ఉన్నాయి:ఓంకార హారతి - సర్వ దోష నివారణకు.నాగ హారతి -సర్పదోష నివారణ, ఆరోగ్య ప్రదానం.పంచ హారతి దీర్ఘాయుష్షుకు.సూర్య హారతి - రోగ నివారణ, ఆరోగ్య సమృద్ధి.చంద్ర హారతి - పాడి పంటల పుష్టి, మనశ్శాంతి.నంది హారతి - ధర్మం, శక్తి, విద్య దానం.సింహ హారతి - నాయకత్వం, ధైర్యం ప్రసాదనం.కుంభ హారతి - సంపద, సుఖ ప్రాప్తి.నక్షత్ర హారతి - నిర్మల మనస్సు, కీర్తి పొందుటకు.ఇంతటి ప్రాచుర్యం కలిగిన సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు.ఈ కార్యక్రమం భక్తుల్ని ఆధ్యాత్మికతలో తేలుస్తూ, కృపను పొందేందుకు అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది.

# వేద ఘోషల మధ్య స్వామివారికి ప్రత్యేక హారతి.....

### కాశీ పండితుల ఆధ్వర్యంలో నిర్వహణ...

**కాళేశ్వరం,మే 23, ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం కాశీ నుండి విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమం నిర్వహించబడింది. సరస్వతి నవరత్న మాలా హారతి ఉత్సవాల నేపథ్యంలో ఈ ప్రత్యేక హారతి కార్యక్రమం శోభాయమానంగా జరిగింది ప్రారంభంగా వేదఘోషల మధ్య స్వామి వారికి పూర్ణాహుతులతో హారతి సమర్పించారు. ఆలయ ప్రాంగణం పుణ్యవాతావరణంతో మార్మోగింది. కాశీ పండితులు ఆలయ ఆచార సంప్రదాయాల మేరకు హారతి నిర్వహించి, భక్తులకు దివ్యానుభూతిని కలిగించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం పూజారులకు ఘన స్వాగతం పలికారు.ఈ హారతి కార్యక్రమం సరస్వతి నవరత్న మాలా ఉత్సవాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

# భక్తులతో ముచ్చటిస్తూ పలకరిస్తూ..

## సరస్వతి పుష్కర ఏర్పాట్ల అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...

**కాళేశ్వరం, మే 23, ప్రభాతవార్త :** రాహుల్ శర్మ శుక్రవారం సరస్వతి ఘాట్, సరస్వతి నవరత్న మాలా హారతి, ఇతర ప్రధాన పుష్కర స్నాన ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారాఅని అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యాల కోసం అందుబాటులో ఉన్న ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పుష్కర స్నానాలను భక్తులు ఆచరిస్తుండగా వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కార్యక్రమాలు సాగుతున్నాయో అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు పుష్కరాలు అత్యంత కీలకమని, భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతుండటంతో సదుపాయాల కల్పనలో అధికారులు మరింత నిమగ్నమై ఉండాలని ఆదేశించారు.అలాగే ఘాట్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, వ్యర్థాలను తక్షణమే తొలగించే విధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# కాశీ పూజారులతో కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం....

### భక్తుల మన్ననలు పొందుతున్నారని కితాబు..

**కాళేశ్వరం, మే 23,ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఈఓ కార్యాలయంలో సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహిస్తున్న కాశీ పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సరస్వతి పుష్కరాలు ప్రారం భం నుండి ప్రతి రోజు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి కార్య క్రమం దిగ్విజయంగానిర్వహిస్తున్నారని అభినందించారు. గత ఎని మిది రోజులుగా సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం విశేషంగా భక్తుల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఇది మన సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని అన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్, డిపిఓ వీరభద్ర, ఈఓ మహేష్ పాల్గొన్నారు.









# జిల్లాలో స్టాంప్ పేపర్‌ల దందా

**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో స్టాంప్ వెండర్‌లు తమ ఇష్టారీతిలో వ్యవహరిస్తూ స్టాంప్ పేపర్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను అడ్డంగా దోచుకుంటున్నారు. జిల్లాలో ప్రజలు తమ అవసరాల నిమిత్తం క్రయవిక్రయాలకై స్టాంప్‌పేపర్‌లను కొనుగోలు చేద్దామని వెళితే స్టాంప్ పేపర్‌కు రెట్టింపు ధర తీసుకొని విక్రయిస్తున్నారు. ఏ స్టాంప్ పేపర్ కొనుగోలు చేసినా దానికి రెట్టింపు ధర తీసుకోవడం జరుగుతుంది. గురువారం బాధితుడు స్టాంప్ పేపర్ కొనుగోలు చేయడానికి తహశీల్దారు కార్యాలయ సమీపంలో ఉన్న వెంకటేశ్వర్లు అనే స్టాంప్ వెండర్ వద్దకు వెళ్లి రూ.20స్టాంప్ పేపర్ ఇవ్వాలని కొరగా అతడు రూ.40ఇవ్వాలని చెప్పారు. ఇదేంటి ప్రభుత్వం మీకు కమిషన్ ఇస్తుంది కదా రెట్టింపు ధర ఎందుకు వసూలు చేస్తున్నారని అడుగగా అదంతా మీకేందుకు మీకు అవసరం ఉంటే తీసుకో లేదంటే లేదు జిల్లాలో ఎక్కడకు వెళ్లినా ఇదే ధర తీసుకోవడం జరుగుతుందని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పారు. దీంతో బాధితుడు ఏం చేయలేక స్టాంప్‌పేపర్‌ను కొనుగోలు చేశారు. ఇదే తరహాలో జిల్లాలో రోజుకు రూ.లక్షలల్లో ప్రజల నుండి స్టాంప్ వెం డర్‌లు దోచుకుంటున్నారు. ఇట్టి విషయంపై సంబందిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అధిక ధరలకు స్టాంప్‌పేపర్‌లు విక్రయిస్తున్న స్టాంప్ వెండర్‌ల లైసెన్స్‌లను రద్దు చేసి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కోటిరూపాయల గంజాయి పట్టివేత..

### నార్కోటిక్ ఎసిపి కె. సైదులు

**వరంగల్ క్రైం మే 23 ప్రభాతవార్త :** వరంగల్ డివిజన్ ఉర్సు గుట్ట ప్రధాన రహదారి నుండి అక్రమంగా తరలిస్తున్న సుమారు 1,05,38,000 రూపాయలు విలువ గల, అందాజ 210 కిలోలు 760 గ్రాములు నిషేదిత ఎండు గంజాయిని వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు పట్టుకున్నారు. నలుగురు నిందితులు ఒక ట్రాక్టర్, కారు ఐదు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నార్కోటిక్ ఎసిపి కె. సైదులు వివరాలు వెల్లడించారు. నార్కోటిక్స్ పోలీస్ సిబ్బంది నమ్మదగిన సమాచారంతో విరోధుల శ్రీను అనే వ్యకి అడవి అన్నవరం, ఆంధ్రప్రదేశ్ నుండి బయలుదేరి ఖమ్మంలో భాస్కర్, రాము, వినోద్ లను కలిసి, నలుగురు మరిపెడ తొర్రూరు వరంగల్ మీదుగా అక్రమంగా గంజాయి తరలించుతూ హైదరాబాద్ లో అమ్మడానికి వెళ్తుండగా అదుపులోకి తీసుకోవడం జరిగింది శుక్రవారం ఉదయం రాజు ఎస్సై సిబ్బందితో ఉర్సు గుట్ట జంక్షన్ వద్ద ఉండగా ట్రాక్టర్ లో గంజాయి అక్రమంగా తరలిస్తున్న నలుగురు నిందితులు తక్కువ ధర కొనుగోలు చేసి హైదరాబాద్ కి అమ్మడానికి వెళ్తుండగా నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ట్రాక్టర్ వాహనంలో ఉన్న 105 ప్యాకెట్లు సుమారు 210 కిలోలు 760 గ్రాములు గల గంజాయిని ట్రాక్టర్ ట్రాక్టర్ కి పైలట్ వెహికల్ షిఫ్ట్ కార్ ను, నిందితుల దగ్గర ఉన్న 5 సెల్ ఫోన్స్ ని స్వాధీనపరచుకోవడం జరిగింది. మొత్తం గంజాయి 1,05,38,000 రూపాయలుగా ఉంటుంది. గంజాయిని తరలిస్తున్న నిందితులపై వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులను జుడిషియల్ కస్టడీ కి పంపించడం జరుగుతుంది. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన రవీందర్, ఇన్స్పెక్టర్, ఎస్సై శ్రీకాంత్, రాజు, మొగిలి, హెడ్ కానిస్టేబుల్ రంగయ్య, నిరంజన్, సోమలింగం, శ్రీనివాస్ కానిస్టేబుళ్ళుఎ. రాజు, కె.శ్రీనివాస్, బి శ్రీనివాస్, ఎం.రాజేష్, పి. విజయ్, రహీం, కుమారస్వామి, సంపత్, సతీష్, సునీల్ లను అభినధించారు.

## ఎంపీ నిధులతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

**రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలంలోని ఆర్ఆర్ బంగ్లా గ్రామంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎంపీ కడియం



కావ్య నిధుల నుండి ఒక లక్ష 25 వేల రూపాయల సెంట్రల్ లైటింగ్ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాసంపల్లి లింగాజి, మండలపార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గొట్టం భాస్కర్ రెడ్డి, తోటకూరి రమేష్, మినుముల వెంకట్‌రెడ్డి, లోన శ్రావణ్ కుమార్, పేర్నిరవి, కుమార్, గొట్టం రాఘవరెడ్డి, మాజీ సర్పంచి బక్క యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమురయ్య, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ

**రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలంలోని రామరాయినిబంగ్లా గ్రామంలో శుక్రవారం



నిర్వహించిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా రఘునాథపల్లి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలయూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు మర్కాల మహేందర్‌రెడ్డి, కొల్ల సురేశ్, దుబ్బాక నర్సింహులు, బాల్నే పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందం ప్రకారం గనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి

**భూపాలపల్లి, మే23, (ప్రభాతవార్త)** ఏఐటియుసి గుర్తింపు సంఘంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం గనుల వద్ద నెలకొన్న సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కోరారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కార్మికుల నుండి అక్రమంగా వసూలు చేసిన యూజీ అలవెన్స్‌నీ కంపనీ అవసరాల కోసం సర్‌ఫేస్‌లో పనిచేసిన కార్మికులకు తిరిగి చెల్లించాలని, యూనియన్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం గనులలో సదూపాయాలు కల్పించాలని కోరారు. అవసరమైన చోట షెడ్లు ఏర్పాటు చేయాలని, టబ్ క్లీనింగ్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తొలగించి యాంత్రిక పద్ధతిలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్ఫేస్ ట్రామర్, హాలర్ ఆపరేటర్‌లకు పదోన్నతులు కల్పించాలని, అన్ని గనుల మేనేజర్ల సర్టిఫికేషన్‌ని అంగీకరించాలన్నారు. సుభాష్‌కాలనీ క్వార్టర్స్‌లో అవసరమైన చోట ఫ్లోరింగ్ వర్క్, డోర్లు మరమ్మతు చేపట్టాలని, ఎంసీ క్వార్టర్స్‌లో మరమ్మతులు చేపట్టాలని, కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సెక్యూరిటీ గార్డులకు కుర్చీలు, టేబుల్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట సెక్యూరిటీ గార్డులకు రికార్డింగ్ అలవెన్స్ చెల్లించాలని కోరారు. సింగరేణి పాఠశాల కోసం భవనం కేటాయించాలని, సిబిఎస్‌సీ సెలబస్‌తో తరగతులను నిర్వహించాలని కోరారు. సీఈఆర్ క్లబ్ నిర్వహణకు చర్యలు చేపట్టాలని మోటపలుకుల రమేష్ యాజమాన్యం దృష్టికి తీసుకుపోయారు. గుర్తింపు సంఘం పది రకాల అంశాలపై చర్చించగా జీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ మాతంగి రాంచందర్, అసిస్టెంట్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తీవ్రవాదం అంతమొందాలి

### -ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

**నల్లబెల్లి, మే 23, (ప్రభాతవార్త)** ప్రపంచ దేశాలను పట్టి పిడిస్తున్న తీవ్రవాదం అంత మొందాలని, అదేవిధంగా ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుతూ అఖిలభారత హనుమాన్ ప్రచార రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ ధర్మ ప్రచారకుడు గాదెపాక రాములు స్వామి మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అఖండ దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు మన దేశంపై ఉగ్రవాదుల దాడులు నిర్వహించి అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి తీవ్రవాదాన్ని ప్రోత్సహించే ఎంతటి వారినైనా భగవంతుడు క్షమించదని వారికి అంతకంటే ఎక్కువ నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రార్థించే చేతుల కన్నా తోటి వారికి సేవ చేసే భాగ్యం మిన్న అనే సూక్తితో ఒకరినొకరు సేవ, స్నేహభావంతో మెలిగినప్పుడే ప్రపంచ శాంతి వర్ధిల్లు తుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అనే భావన ప్రతి మనిషిలోను ఉన్నప్పుడే ప్రపంచంలోని అన్ని దేశాలు అభివృద్ధితోపాటు సుఖసంతోషాలతో ఉంటాయని ఆయన తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా సమాజంలోని గౌరవించబడే విధంగా ఉన్నత స్థానాల్లో నిలబడాలని ఆయన కోరారు. దీనికోసం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ జ్యోతిని వెలిగించానని ఆయన తెలిపారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**దుగ్గొండి, మే 23, (ప్రభాతవార్త)** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. దుగ్గొండి, వెంకటాపురం, బీసీకాలని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే రవాణా సౌకర్యం, ఉపకారవేతనం, మధ్యాహ్న భోజనం, నూతన విద్యా విధానంతో డిజిటల్ తరగతులు బోధిస్తారన్నారు. సర్కారు పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా బోధించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుల అరెస్టు

### లొంగిపోయిన వ్యక్తి సమాచారం

### మద్యం తాగించి హతమార్చారు

**గూడూరు, మే 23, (ప్రభాతవార్త)** మండలంలోని గుండెంగ శివారు పంతుల్యతండాకు చెందిన తేజావత్ భద్రు దారుణ హత్య కేసుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేసారు. ఈమేరకు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సూర్యప్రకాష్ అరెస్టు వివరాలను



వెల్లడించారు. తొలుత భద్రు ఈనెల 20న సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని అతని భార్య నీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 21న మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 22న ఉదయం పంతుల్యతండాకు చెందిన తేజావత్ వీరేందర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయి తామే భద్రును చంపి బావిలో పడేసామని అంగీకరించాడని, దీనిపై విచారణ ప్రారంభించి భద్రు మృతదేహాన్ని బావిలో నుండి తీయించి పోస్టుమార్టం చేయించడం జరిగిందని తెలిపారు. తనకు ఇచ్చిన అప్పు తిరిగి అడగడమే కాకుండా తన చెల్లి వివాహానికి అడ్డుతగులుతున్నాడన్న కోపంతో వీరేందర్ కొద్దిరోజులుగా భద్రుపై కోపం పెంచుకున్నాడని, అదే తండాకు చెందిన తేజావత్ సురేష్, బాదావత్ ఈర్య, తేజావత్ కిషన్‌లతో కలిసి భద్రును హతమార్చేందుకు పథకం వేసారని సిఐ తెలిపారు. ఈ మేరకు ఈనెల 20న రాత్రి గుండెంగ సమీపంలోని ఎస్ఆర్ఎస్‌పి కల్వర్టు వద్దకు భద్రును పిలిపించి అతనితో మద్యం తాగించి హత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. తాగి ఉన్న భద్రు మెడ చుట్టు టవల్ బిగించి ఊపిరాడకుండా చేసి చంపారని, ఆ తర్వాత మృతదేహాన్ని వీరేందర్, కిషన్‌లు కలిసి నక్కలగుట్ట బోడు పక్కన గల బావిలో పడేసారని, అతని ద్విచక్రవాహనాన్ని అక్కడే సమీపంలోని గుడి పక్కన బావిలో పడేసి వెళ్లిపోయారని సిఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి నిందితులైన వీరేందర్, కిషన్, సురేష్, ఈర్యలను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరచినట్లు సిఐ సూర్యప్రకాష్ తెలిపారు. హత్య సంఘటనపై మరింత పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ వ్యవహారంతో సంబంధమున్న వారందరిపై కేసులు నమోదు చేస్తామని సిఐ తెలిపారు. ఈ సమావేశంలో గూడూరు, కొత్తగూడ ఎస్ఐలు గిరిధర్‌రెడ్డి, కుశకుమార్, పిఎస్ఐ కోటేశ్వర్‌రావు, ఎఎస్ఐ బిచ్చా, సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు మృతి

**పర్వతగిరి, మే 23, (ప్రభాతవార్త)** మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన మండలంలోని పెద్దతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్ద తండాకు చెందిన భూక్య యాకుబ్(45) తన ఇంటిలో ఉండగా తన ఇంటి పక్క వారైన లునావత్ మోతిలాల్ ఐస్ క్రీమ్ బండిలోని డబ్బులు దొంగతనం చేశాడని మోతిలాల్ భార్య అతని యాకుబ్ కొడుకులు సురేందర్, సురేష్‌లు గొడవపడ్డారు. ఇట్టి విషయాన్ని మృతుడు యాకుబ్ కొడుకు ఫోన్ చేసి చెప్పినాడు. ఫిర్యాదు బాబాయ్ భూక్య కళ్యాణ్ ఫిర్యాదుకి ఫోన్ చేసి యాకుబ్ తన ఇంటిలోని రేకుల షెడ్డులోని ఇనుప పైపుకు లుంగీతో ఉరివేసుకొని మృతిచెందాడు. ఇట్టి విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తొలి రోజు ప్రశాంతంగా యువ వికాసం ఇంటర్వ్యూలు

**చిగురుమామిడి, (ప్రభాత వార్త):** చిగురుమామిడి మండలం లో శనివారం రోజున రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు గాగిరెడ్డిపల్లి, గునుగులపల్లి, కొండాపూర్, లంబాడిపల్లి, ముది మాణిక్యం, ముల్కనూర్, ఓగులాపూర్‌పీచుపల్లి, రామంచ‌సీతారాంపూర్‌ఉల్లంపల్లి గ్రామాలకు చెందిన అర్జీదారులు ఉదయం పది గంటలకు చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సంబంధిత పత్రములతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీఓ బాసం మధుసూదన్ కోరుతున్నారు.

కాటారం వార్త

# సరస్వతి నిలయంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక సేవలు

## ప్రతిరోజు 1000 నుండి 1500 ల భక్తులకు చికిత్స.. డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్.



**కాళేశ్వరం, మే23,(ప్రభాతవార్త :** కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలు 15 నుండి 26 వరకు జరగనున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ 11 క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతిరోజు సుమారు 1000 నుండి 1500 మందికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం, పాత ఈవో కార్యాలయం, గుడి ప్రాంగణంలో రెండు, టెంట్ సిటీ.పార్కింగ్ ఏరియా, హరిత హోటల్, జాయ్ రైడ్, గోదావరి మెయిన్ గేట్, వివిపి గాట్ నందు క్యాంపులు ఏర్పాటు చేశారు ఈ క్యాంపు లలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బంది విడుదలవారీగా 24/7 విధులు నిర్వహిస్తారని అన్ని విధాల మందులు 108 వెహికల్స్ 5,బైక్ అంబులెన్స్ 5 అత్యవసర చికిత్స కొరకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు రిఫరల్ హాస్పిటల్ గా మహదేవపూర్ సి హెచ్ సి నందు ఏర్పాటు చేశారు, ఈ హాస్పిటల్ నందు నిపుణులైనటువంటి వైద్యులు గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్, జనరల్ సర్జన్,అనస్థీషియా,మొదలగువారు అందుబాటులో ఉండి ఎమర్జెన్సీ కేసులను 108 ద్వారా మహాదేవపూర్ సిహెచ్సి సి తరలించడం జరుగుతుందని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, సుస్మిత అందుబాటులో ఉండి పర్యవేక్షి స్తు, విధులు నిర్వహిస్తున్నారు శుక్రవారం వరకు 61130మందికి చికిత్స అందించారని ముక్తీశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలలో వచ్చు భక్తులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సురక్షి తంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని డిఎం అండ్ డాక్టర్ మధుసూదన్ కోరారు కార్యక్రమంలో ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు, వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య విధి నిర్వహణలో పాల్గొంటున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పక్కల సడవలి



**మహ ముత్తారం, మే 23, (ప్రభాతవార్త :** మహ ముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ సహస్ర రమేష్ మరియు ప్రేమ్ నగర్ కు చెందిన జాటోత్ నందిని అవినాష్ ల వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, మండల పార్టీ సంయుక్త కార్యదర్శి ధన్ సింగ్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, నవరాం నాయక్, సమ్మయ్య, నాయకులు పరశురాం, గుండాల మహేందర్, పాల్గొన్నారు.

## సబ్సిడీపై అందుబాటులో జీలుగ విత్తనాలు : అనూష



**మహాముత్తారం, మే 23, (ప్రభాతవార్త :** మహాముత్తారం మండలంలో సబ్సిడీ పై అందుబాటులో 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మహాముత్తారం మండల వ్యవసాయ అధికారిణి గడ్డం అనూష శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాబోవు వానాకాలం 2025 సీజన్ కు గాను రాయితీ పై జీలుగ విత్తనాలు 50 క్వింటాల్లు మహాముత్తారం మండలం లోని.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇట్టి పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు కిలోకు మొత్తం ధర రూ.142.50, ప్రభుత్వ రాయితీ 71.25, రైతు వాట రూ. 71.25 ఉంటుందన్నారు. ఇట్టి జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ ప్రతితో మండల వ్యవసాయధికారి కార్యాలయం లో సంప్రదం చలన్నారు. ఒక బస్తా (30కిలోల) జీలుగ విత్తనాలు 2137.50 రూపాయలు కాగా రెండున్నర ఎకరాలకు ఒక బస్తా చొప్పున ఇవ్వబడునని తెలిపారు.

## పుష్కర భక్తులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ..

కాటారం, మే 23, (ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు పుష్కర భక్తులకు పులిహోర ప్యాకెట్స్ మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం కాటారం సబ్ డివిజన్ కాటారం మండల కేంద్రంలో శుక్రవారం తెప్పల దేవేందర్ రెడ్డి మరియు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500మంది పుష్కర స్నానానికి వచ్చిన భక్తులకు పులిహోర మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కార్యక్రమం మరో మూడు రోజులు కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, జాడి మహేశ్వరి, అంగోతు సుగుణ, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, చీమల సందీప్, అంగజాల అశోక్ కొట్టె ప్రభాకర్, కొట్టె శ్రీహరి,మొగిలి రాజ్ కుమార్ యాదవ్, తెప్పల నరేష్, ఆత్మకూరి కుమార్, కుంభం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు సత్వర దర్శనం కలిగేలా చర్యలు..


### దేవాదాయ సిబ్బంది పోలీసులు.
### వాలంటీర్లు భక్తులకి నిత్యం సహకరించాలి.....
### రాబోవు మూడు రోజులు అత్యంత కీలకం....
### దేవదాయ శాఖ డైరెక్టర్ ఎస్ వెంకటరావు...



**కాళేశ్వరం, మే 23,(ప్రభాతవార్త :** దేవస్థానం ఆవరణలో పుష్కరాల చివరి మూడు రోజులు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రద్దీ నియంత్రణ, సర్వ దర్శనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.రాబోయే మూడు రోజుల్లో ప్రతి రోజు 3 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, రద్దీ రోజులలో మీ విధులు చాలా కీలకమని తెలిపారు. విధులు నిర్వహణకు ఈ అవగాహన కార్యక్రమం చాలా సహాయపడుతుందని ఆయన తెలిపారు.దేవాదాయ, పోలీస్, వాలంటీర్లు భక్తుల రద్దీ ఉన్నపుడు సమన్వయంగా వ్యవహరించి, సత్వదర్శనం కల్పించాలని తెలిపారు. దర్శనం అవగానే భక్తులు త్వరగా బయటకు పంపేలా చూడాలని ఆగిపోవడం వల్ల రద్దీ పెరుగుతుందని తెలిపారు. భక్తులు దేవాలయంలో వేచి ఉండకుండా సత్వర దర్శనం చేపించి బయటకు వెళ్లడానికి సౌలభ్యత కల్పించాలని సూచించారు భక్తుల మధ్య ఎడం ఉండేలా చూడాలని కొద్దిగా ఎడం పాటించడం వల్ల త్వర త్వరగా వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.రద్దీ నియంత్రణ చేయకపోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని సత్వర దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని డెమో నిర్వహించారు. భక్తులుక్యూ పాటించుట, దర్శనం తదుపరి భక్తులను బయటి కి పంపుట చాలా ముఖ్యమని తెలిపారుప్రతి రోజు 3 లక్ష మంది భక్తులు వస్తారని మన బాధ్యత ఎక్కువ మందికి దర్శనం కల్పించడమేనని అన్నారు. పుష్కరాల్లో విధులు నిర్వహించే అవకాశం మనకు కలిగిందని, భక్తులు తోపు లాట, తొక్కిసలాట లేకుండా సజావుగా దర్శనం అయ్యేలా క్యూ లైన్ మేనేజ్మెంట్ చేయాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రసన్న కుమార్, దేవాలయ ఈఓ మహేష్, దేవాలయ సిబ్బంది, పోలీస్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా సరస్వతి నవరత్న మాల హారతి....

### హారతిని తిలకించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



కాళేశ్వరం, మే 23, ప్రభాతవావైభవోపేతంగా 9వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని ఆశీర్వాదం పొందారు సరస్వతి పుష్కరాల్లో భాగంగా భక్తిశ్ర ద్ధలతో కొనసాగుతున్న సరస్వ తి నవరత్న మాలా హారతి 9వ రోజు శుక్రవారం కార్యక్ర మం వైభవోపేతంగా నిర్వహిం చబడింది ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున హాజరై శ్రీ సరస్వతీ దేవిని పూజించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హారతిని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాంస్కృతిక విలువలను, ధార్మిక పరంపరలను ఇలా ఉత్సవాల ద్వారా ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషమని తెలిపారు. సాయంత్రం వర్షం వచ్చినప్పటికి హారతి కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. సరస్వతి పుష్కరాలు జరుగనున్న 26వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు, అదనపు కలెక్టర్లు తదితరులు. పాల్గొన్నారు

## తాత్కాలిక మట్టి రోడ్డుని పటిష్టం చేయండి....

**కాళేశ్వరం, మే 23,(ప్రభాతవార్త** సరస్వతి పుష్కరాలలో భాగంగా శుక్రవారం కాళేశ్వరంలోని గోదావరి నది ఒడ్డున ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ తో కలిసి పరిశీలించారు. సరస్వతి పుష్కరాలకి రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా వాహనాల రద్దీ పెరుగుతుందని, రవాణా చేసేందుకు అనువుగా తాత్కాలిక మట్టి రోడ్డును పటిష్టం చేయాలని తెలిపారు. అనంతరం టెంట్ సిటీని పరిశీలించి బురద, మట్టి లేకుండా స్టోన్ డస్ట్ వేసి టెంట్ లను పునరుద్ధరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈలు అవినాష్, సాయిలు పాల్గొన్నారు.

# టోల్ వసూలు నిలిపివేత..

**కాళేశ్వరం, మే 23, (ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే భక్తుల వాహనాలకు టోల్ వసూలు చేయకూడదని పంచాయతీ అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు టోల్ వసూళ్ల వల్ల వాహనాలు రద్దీ పెరిగి ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భక్తుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే టోల్ వసూళ్ల నిలిపి వేయాలని, పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని డిపిఓను ఆదేశించారు.

## భక్తుల సేవలో పోలీసులు..

సరస్వతి పుష్కరాల్లో 9 రోజు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం సరస్వతీ ఘాట్ వద్ద నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న వృద్ధురాలిని నది తీరం నుంచి ప్లాస్టిక్ కుర్చీ సహాయంతో మోస్తూ పుష్కర ఘాట్ మెట్లను పోలీసులు ఎక్కించారు. ఈసందర్భంగా పోలీసుల సేవలను పుష్కర భక్తులు కొనియాడుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తయింది.. మంజూరు ఎప్పుడో!!

### ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న లబ్దిదారులు!!

### ఇందిరమ్మ ఇండ్ల జాబితాను గోప్యంగా పెట్టిన అధికారులు

*(పరకాల ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టగా ప్రజాపాల నలో చాలామంది ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం మొదటి విడత కింద నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. మంజూరైన ఇండ్ల ప్రకారం పంచాయతీల వారీగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. పంచాయతీల వారీగా కేటాయించారు. అధికారులు ప్రజాపాలన వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పరిశీలన చేసి అర్హుల జాబితాను ఎంపిక చేసి గోప్యంగా ఉంచారు. అర్హులైన జాబితా నుండి పంచాయతీల వారీగా మంజూరైన ఇండ్ల ప్రకారం ఇందిరమ్మ లబ్దిదారుల ఇంటికి వెళ్లి పరిశీలన కార్యక్రమం గత నెలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు ఇంటింటికి వెళ్లి పరిశీలన చేశారు. అధికారులు అర్హుల జాబితాను బయట పెట్టకుండా జిల్లా కలెక్టర్ కు జాబితాను పంపిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఇండ్లు మంజూరు అవుతాయని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఎప్పుడు అవుతాయోనని అధికారులకు అడుగుతూ నిరుపేదలైన అర్హులైన వారు తమకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వ పరంగా మొదటి విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో పంచాయతీలో ఎవరెవరికి మంజూరు అవుతాయని దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. పరిశీలన అనంతరం మొదటి విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో ఎవరి పేర్లు పంపించారన్నది అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యుల బయట తెలియకుండా గోప్యంగా ఉంచుతున్నారు. మంజూరు జాబితా వచ్చిన తర్వాత అధికారులు పంచాయతీల వారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల పేర్లు తెలుపడం జరుగుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా కలెక్టర్ పంపిన జాబితాను ఇందిరమ్మ జిల్లా కమిటీ పరిశీలించిన అనంతరం మంజూరు అవుతాయని తెలుస్తోంది. దరఖాస్తు చేసుకున్న నిరుపేద లబ్దిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.

## ప్రైవేటు బస్సు అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా లక్కం శ్రీధర్

### ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం హనుమకొండ జిల్లా కమిటీ

*మే 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మున్నూరు కాపు ముద్దుబిడ్డ లక్కం శ్రీధర్ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ బస్సు సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరియు ఉపాధ్యక్షులుగా క్రాంతి కుమార్ పటేల్ లు, ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, వారికి హనుమకొండ జిల్లా మున్నూరు కాపు సంఘం తరఫున , జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో సన్మాన కార్య కమం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్త దశరథం పటేల్, కార్యదర్శి కొండా నాగరాజు పటేల్ , ట్రెజరర్ కూరపాటి సత్య ప్రకాష్ రావు పటేల్, ఉపాధ్యక్షులు రాగంశెట్టి సత్యనారాయణ పటేల్, పుట్ట కిషోర్ పటేల్ , సహాయ కార్యదర్శులు ఆలూరు ప్రభాకర్ పటేల్, కావేరి విజయకుమార్ పటేల్, మీడియా కన్వీనర్ బండారి సతీష్ పటేల్, తుల నవీన్ పటేల్, టి మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు సాయిని రవీందర్ పటేల్, కోశాధికారి కూరపాటి పూర్ణ సంపత్ రావు పటేల్ మరియు టి డిజిటల్ మీడియా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పుప్పల రజనీకాంత్ పటేల్ మొదలైన వారు పాల్గొన్నారు.



## చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### కార్మిక లోక పక్షాన ఉద్యమిస్తాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

మే 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

బిఆర్ఎస్ కార్మిక విభాగం మరియు హనుమకొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్మిక సంక్షేమ మహోత్సవం లో వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది శ్రీ దాస్యం వినయ భాస్కర్ గారి ఆధ్వర్యంలో సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చర్చించి తీసుకున్న తీర్మానాలు, రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాలు,1) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లని ఉపసంహరించుకోవాలి. 2) ఎలక్షన్స్ ముందు ఇచ్చిన హామీని ఆటో కార్మికులకు రూపాయలు 12,000/ తక్షణమే అమలు చేయాలి.3) ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.4) భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి 14 రంగాల కార్మికులకి పెండింగులో ఉన్న బిల్లులను విడుదల చేయాలి. 5) గత ప్రభుత్వం కేటాయించిన కార్మిక భవన స్థలంలో భవన నిర్మాణం జరిపించాలి.6) భవన నిర్మాణరంగా కార్మికుల అడ్డాలపై సౌకర్యాలు కల్పించాలి, వైద్య పరీక్షలు జరిపించి వైద్యం చేపించాలి. 7) నగరంలోని చిరు వ్యాపారులపై దౌర్జన్యాన్ని ఆపి చిరు వ్యాపారస్తుల చట్టం2014 ని వెంటనే జి డబ్ల్యూ ఎం సి నగరంలో అమలు చేయాలి. 8) జిల్లాలోని ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి చిరు వ్యాపారులకు వసతులు కల్పించాలి. 9) అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హోటల్ రెస్టారెంట్, షాపింగ్ మాల్స్ కార్మికులకి ఇ ఎస్ ఐ, పి ఎఫ్ కనీస వేతనం ళిళీ 26000/ 8 గంటల పని అమలు చేయాలి.10) ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి. 11) ఆశ,అంగన్వాడి,స్కీం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనం 26000 చెల్లించాలి. పై తీర్మానాల హక్కుల సాధనకైఈనెల 27వ తారీకు సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఇ ఎస్ ఐ, పిఎఫ్ సంస్థల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది అని దాస్యం వినయ భాస్కర్ తెలియజేశారు. ఈనెల 29న ఆటో కార్మికుల క్షతగాత్రుల కుటుంబాలను వినయ్ భాస్కర్ కలుసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ నెల 30 తారీఖున ఆటో కార్మికులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర ఆటో కార్మికులపై రైల్వే అధికారుల వేధింపులను వెంటనే ఉపసంహరించుకోవాలి.పై సమస్యల పరిష్కారం కోసం దాస్యం వినయ్ భాస్కర్ కార్మికుల పక్షాన హక్కుల సాధనకై వెన్నంటే ఉంటానని కార్మికులు అందరూ ఐక్యంగా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశాలు సదస్సులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తాము. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూన్ 9న భారత రాష్ట్ర సమితి కార్మిక అనుబంధ విభాగం పాల్గొని విజయవంతం చేస్తుంది అని ఉన్నారు.ఈనెల 31 తారీకు రోజున అన్ని కార్మిక సంఘాల ముగింపు సమావేశం జరుగుతుంది.ఈ సమావేశ అధ్యక్షులు నాయిని రవి, నాయకులు ఇంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ, మహమూద్, ఇస్మాయిల్, తేలు సారంగపాణి, జి. నరహరి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రఘు, శివకుమార్ రాజారపు రాజు, శ్రీధర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.






## ఎరువుల విక్రయాలు ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....

### 171 కొత్త ఈపాస్ మెషిన్లు డీలర్లకు ఉచితంగా పంపిణీ...


### కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా పంపిణీ......

*వరంగల్ కలెక్టరేట్ మే 23 ప్రభాత వార్త*

వరంగల్ జిల్లాలో ఎరువుల విక్రయాలను పూర్తిగా ఈపాస్!! మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల డీలర్లకు కొత్త తరహా!!



ఎల్ 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడం జరిగింది. కేంద్ర ఎరువుల శాఖ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో 171 ఈపాస్ మెషిన్లను ఉచితంగా డీలర్లకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎరువుల సరఫరా నిబంధనల మేరకు పారదర్శకంగా, సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. అందుకోసం ప్రతి డీలరు తప్పనిసరిగా ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలని స్పష్టం చేశారు. ఈ మెషిన్ల వినియోగం ద్వారా రైతుల వివరాలు ఆధార్ ఆధారంగా నమోదు కానుండడంతో ప్రభుత్వ సబ్సిడీ, సరైన ధరలపై ఎరువుల లభ్యతకు గ్యారంటీ కలుగుతుందన్నారు. అలాగే ఎరువుల సరఫరాలో మోసాలు, అక్రమాలు అడ్డుకునేందుకు ఇది కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే. దామోదర్ రెడ్డి, జి. నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్, టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్, సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని అనేక ఎరువుల రిటైల్ డీలర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈపాస్ మెషిన్ వినియోగంపై వారికి!! శిక్షణనూ అందజేయడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విధానం ద్వారా వ్యవసాయ రంగంలో సాంకేతిక ప్రగతికి మద్దతు లభిస్తుందని అధికారుల అభిప్రాయం వ్యక్తం చేశారు .






# డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన పెంపొందించాలి

## ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్

**ఏటూరునాగారం రూరల్,మే 23, ప్రభాత వార్త :** పాఠశాల స్థాయి నుండి విద్య అబ్యాసంతోపాటు డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంపొందించాలిని, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలోని ఏటూరు నాగారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎంఈఒ కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులకు డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలై మత్తులో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని, డ్రగ్స్ కు యువత విద్యార్థులు ఏ విధంగా బానిసలై మత్తుతో తమ జీవితం చిత్తు చేసుకుంటూన్న దానిపై డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా పోలీస్ శాఖ వారు ఉపాధ్యాయులకు స్పష్టంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవుతూ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం నుండి విద్యార్థి దశ నుండి విద్యాభ్యాసంతో పాటు కొంత సమయం దొరికినప్పుడల్లా తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా నేటి



బాలలే రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దే వారు గురువులు తల్లిదండ్రుల తర్వాత ప్రత్యేకమైన గౌరవం స్థానం గురువుకే దక్కుతుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే విద్యాభ్యాసం విద్యార్థుల మెదడులో నాటుకొని పోతాయి కాబట్టి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టిన వారవుతామని విద్యార్థులు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తరగతి గదిలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారీ, ప్రైమరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది : సోమిరెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల అందరి పైన ఉందని, రాష్ట్ర పరిశీలకులు ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు.ములుగు జిల్లాలో 20వ తేదీ నుండి నిర్వహించబడుతున్నటువంటి రెండవ దశ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు తెలంగాణ ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ సోమిరెడ్డి హాజరై జిల్లాలోని మోడల్ స్కూల్ జవహర్ నగర్, మోడల్ స్కూల్ చల్వాయి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి యందు నిర్వహించబడుతున్నటువంటి శిక్షణా తరగతులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని 202526 విద్యా సంవత్సరంలో బడిబాట ద్వారా విద్యార్థుల నమోదును పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు మరియు సమాజానికి నమ్మకం పెంచడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులుగా మేము సిద్ధంగా ఉన్నామని, కావున తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని అన్నారు. విద్యా వ్యవస్థను ముఖ్యంగా ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మనపై ఉందని ప్రతి ఒక్కరు గుర్తించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మరియు కోర్స్ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, సెంటర్ ఇన్చార్జిలు ఈ సూర్య నారాయణ, అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు గొంది దివాకర్, రేగ కేశవరావు, పాల్గొనడం జరిగింది.

# రమేష్ మరణం ఉద్యమానికి తీరని లోటు...

## సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** మండలంలోని పసరా గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు,పోలోజు రమేష్ మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ మృతుడి రమేష్ పార్థివ దేహం పై పూలమాలవేసి ఎర్రగుడ్డ కప్పి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రమేష్ మన జీవితచమరాంకం వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగాడని అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, తీగల ఆగి రెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, ఖ్యాతం సూర్యనారాయణ గుండు రామస్వామి, పల్లపు రాజు, లెనిన్ సువర్ణ సదానందం సాంబయ్య ఐలయ్య కృష్ణారావు మురళి ఉపేంద్ర చారి కవిత కోటేశ్వరరావు జీవన్ గొర్ల శీను నాగేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో రైతన్న... ఎంత కష్టం... ఎంత నష్టం...

## ములుగు జిల్లాలో వెంటాడుతున్న వర్షాలు

## ఆగమవుతున్న అన్నదాతలు

**ములుగు, మే 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో అకాల వర్షాలు రైతులను వెంటాడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా అన్నదాతలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గత 15 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రైతులు వరి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోలేక నానా తంటాలు పడుతున్నారు. ఈ పరిస్థితి ములుగు జిల్లా అంతట నెలకొనడంతో జిల్లా రైతాంగం తీవ్ర మానసిక వేదన చెందుతున్నారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతాంగం వరి కోతలు కోస్తున్న సమయంలో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు, గోవిందరావుపేట మండలంలో లక్నవరం సరస్సు ఆయకట్టు పరిధిలో రైతులు సన్న ధాన్యం అయినా బిపిటి 5204, స్వర్ణ క్రాస్, 1638 వంటి రకాలు సాగు చేశారు. వరిపైర్లు కోతకు వచ్చి చేతికి అందే సమయంలోనే ఏకధాటిగా వర్షాలు కురుస్తుండడం రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. కోతలకు వచ్చిన వరిపైర్లు కోద్దామనుకున్న రైతులకు వర్షాల కారణంగా నేల తడి ఆరక పోవడంతో వరి కోత మిషన్లు దిగబడుతుండడం కారణంగా కోతలు ఆలస్యం అవుతున్నాయి. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో చైన్ కోత మిషన్లు మాత్రమే వినియోగించాల్సి వస్తుంది. వరి పొలాల్లో వర్షపు నీరు ఉండడంతో దిగబాటు కారణంగా ఒక ఎకరం వరిని కోయడానికి గంటన్నర నుండి రెండున్నర గంటల సమయం తీసుకుంటుందని రైతులు తెలిపారు. గంటకు రూ.3500 లు చైన్ మిషిని యజమానికి చెల్లించాల్సి ఉంటుంది. దీనితో రైతులు ఒక ఎకరం పొలం కోయాలంటే కనీసం 7000 రూపాయలు ఖర్చు అవుతుందని ఆవేదన చెందుతున్నారు. ఈదురుగాలితోపాటు భారీ వర్షాలు కురుస్తుండడంతో వరి ధాన్యం నేలపాలవుతుందని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలతో పాటు బలమైన ఈదురుగాలులు వస్తుండడంతో వడ్లపైన కప్పిన పరదాలు సైతం గాలికి కొట్టుకో కొట్టుకుపోతున్నాయి. వర్షానికి ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు పడే అవస్థలు వర్ణనాతీతం. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జిల్లాలోని రైతుల ధాన్యం తడవడంతో కొంతమంది రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.





# డ్రగ్స్ ని తరిమికొడదాం..

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** డ్రగ్స్‌ని తరిమికొడదాం, డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలను కాపాడుకుందాం, అని చల్వాయి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులతో పసర సీఐ గద్ద రవీందర్ ప్రతిజ్ఞ చేపించారు. శుక్రవారం ములుగు జిల్లా ఎస్. పి. శబరిష్. ఐపీఎస్,ఆదేశాల మేరకుపసర సిఐ గద్ద. రవీందర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై చల్వాయి మోడల్ స్కూల్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్, లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో చల్వాయి మోడల్ స్కూల్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఆవరణలో శుక్రవారం ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం. రాజు, కోఆర్డినేటర్ గుల్లపెల్లి. సాంబయ్య అధ్యక్షతన,పసర సి ఐ ఈ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులకు డిజిటల్ బోర్డు ద్వారా యువత డ్రగ్స్ మహమ్మారికి బానిసలై,మత్తులో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని. డ్రగ్స్ కు యువత విద్యార్థులు ఏ విధంగా బానిసలై మత్తుతో తమ జీవితం చిత్తు చేసుకుంటూన్న దానిపై, డిజిటల్ బోర్డు ద్వారా సిఐ రవీందర్ ఉపాధ్యాయులకు స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములవుతూ యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం నుండి విద్యార్థి దశ నుండి విద్యాభ్యాసంతో పాటు కొంత సమయం దొరికినప్పుడల్లా తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దే వారు గురువులు తల్లిదండ్రుల తర్వాత ప్రత్యేకమైన గౌరవం స్థానం గురువుకే దక్కుతుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే విద్యాభ్యాసం విద్యార్థుల మెదడులో నాటుకొని పోతాయి కాబట్టి డ్రగ్స్ పై అవగాహన కల్పించడం ద్వారా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టిన వారవుతామని విద్యార్థులు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తరగతి గదిలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.డ్రగ్స్ ని తరిమికొడుదాం, డ్రగ్స్ బారిన పడకుండా పిల్లలని కాపాడుతాం అని ఉపాధ్యాయులతో పసర సి ఐ. గద్ద .రవీందర్ ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారీ. ప్రైమరీ ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్‌పై అవగహన

**కాటారం, మే 23, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ గురించి కాటారం మండల్ ట్రైని ఎస్ఐ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న మోసాల గురించి మరియు ఆన్లైన్లో సైబర్ నేరగాలతో మోసపోవద్దని మరియు ఏదైనా తెలియక మోసపోయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి తక్షణమే కంప్లైంట్ చేయాలని తెలియజేశారు. ఎలాంటి తెలియని వ్యక్తుల నుంచి, ఎలాంటి సమాచారం వచ్చిన స్వీకరించొద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి శ్రీదేవి, రిసోర్స్ పర్సన్ లు నడిపెల్లి సురేష్. భగవాన్ రెడ్డి, సత్యనారాయణ, గోపి నాయక్, వేణుగోపాల్, మోహన్ కుమార్, పరమేశ్వర్ మరియు ఎమ్మార్సీ సిబ్బంది గద్దల సుదర్శన్, సిరిసిల్ల వర ప్రసాద్, పున్నం సురేష్ పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## -భాస్కర్ కుటుంబానికి 2.50వేలు అందజేత

*దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త*

మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన గంగారపు భాస్కర్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు పరామర్శించి ఓదార్చారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్ మండల కేంద్రంలో సిఆర్‌పిగా 14 సంవత్సరాలు విధులు నిర్వహించారన్నారు. 2025లో కాంట్రాక్టు ఉపాధ్యాయుడిగా నియామకం పొందాడన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందారన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారన్నారు. ఉపాధ్యాయ బృందం రూ.2లక్షల యాభై వేలు ఫిక్స్‌డు డిపాజిట్ చేసి పత్రాలను అందజేశారు. ఈ పరామర్శలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న, అసోసియేషన్ అధ్యక్షులు పరుపాటి సుధాకర్‌రెడ్డి, రఘు, మండల కార్యదర్శి భానుమూర్తి, డిటిఎఫ్ బాద్యులు శ్యామ్‌ప్రసాద్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గీత, సిఆర్‌పిలు చొప్పరి శోభన్‌బాబు, సరిత, పాల్గొన్నారు.

# ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుండెకారి రంగారావు ఎన్నిక

*దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన గుండెకారి రంగారావు ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన ఆరెకుల సంక్షేమ సంఘం సమావేశం జరిగిందన్నారు. ఈ నియామకం ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర కన్వీనర్ జెండ రాజేష్, స్టీరింగ్ కమిటి చైర్మన్ దిగంబర్‌రావు, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోర్తాల చందర్‌రావు క్రమశిక్షణ రాష్ట్ర జిల్లా కమిటి ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

# సొసైటి మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మృతి

*చెన్నారావుపేట, మే 23, ప్రభాతవార్త*

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాజామాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి(59) అకస్మాత్తుగా మృతిచెందారు. ఆరోగ్యం బాగులేకపోవడంతో వెంటనే హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూనే చాతిలో నొప్పి వచ్చి వెంటనే మృతిచెందాడన్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**-దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మండల ప్రజలు....**

కాగా సొసైటి మాజీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆకస్మికంగా మృతిచెందడంతో మండల ప్రజలు దిగ్భ్రంతికి గురయ్యారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి రైతు కుటుంబంలో జన్మించారు. గత సహకార సంఘాల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ నుండి డైరెక్టర్‌గా పోటి చేసి అనూహ్యంగా చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. కాగా మాజీ చైర్మన్ ఆకల మృతితో సొసైటి పరిధిలోని రైతు సభ్యులు, మండల ప్రజలు విచారం వ్యక్తం చేశారు. అందిరతో అన్యూన్యంగా ఉంటూ ఇలా అనంత లోకాలకు పోవడం పట్ల వారు సంతాపం తెలుపుతున్నారు. ఎన్ని ఇబ్బందులు ఆటంకాలు ఎదురైనా రైతు సభ్యులకు రుణాలు అందించి గొప్పతనాన్ని చాటుకున్నాడన్నారు.

# ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షుడి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

మండల పరిధి గోపాలపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఎన్.ఎస్.యు.ఐ మండల అద్యక్షులు చింతల కోటేష్ వివాహ వేడుకలలో ఇల్లందు



ని యో జ క వ ర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈవివాహ వేడుకలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు,లతో కలిసి నూతన వధువరూలు చింతల కోటేష్, త్రివేణి,లను అక్షింతలు వేసి దీవించారు. ఈకార్యక్రమంలో గోపాలపురం గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు కుర్రి హనుమంతరావు, పోలంపల్లి భిక్షపతి, గోసు నగేష్, కార్యకర్తలు, తదితరులున్నారు.

# బికెఎంయు మండల నూతనకమిటి ఏకగ్రీవం

## -మండల అద్యక్షులుగా జంపాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ వీరన్న

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నల్లమల్ల గిరిప్రసాద్ భవన్‌లో జంపాల వెంకన్న అద్యక్షతన ఏర్పాటు చేసిన బికెఎంయు మండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న ముఖ్య అతిధిగా పాల్గొని సమావేశం అనంతరం జిల్లా అద్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌తో కలిసి మండల నూతన కమిటిని ఏకగ్రీవం చేశారు. బికెఎంయు మండల అద్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన జంపాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోగా మరో 11మందిని కమిటి సభ్యులుగా ఎంపికచేయడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జంపాల వెంకన్న, ధరావత్ వీరన్న, ఇల్లుటూరి వెంకన్న, గుగులోత్ శత్రు, నాగయ్య, సపావత్ నరేష్, సిరిమర్తి నాగరాజు, చిర్ర వెంకటేష్, తదితరులున్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంభించి అధిక దిగుబడులు సాధించాలి -జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

మూసపద్దతులను వదిలివేసి పంటలమార్పిడి, ఆధునిక, లాభసాటి పంటల సాగుతో అధిక దిగుబడులు సాధించి లాభాలబాటన పయనించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతులకు సూచించారు. రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా



శుక్రవారం స్థానిక రైతువేధికలో మండల వ్యవసాయ అధికారి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన రైతుసదస్సులో మల్యాల కెవికె శాస్త్రవేత్తలు, ఏడిఏ అధికారులతో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో భూమిసారవంతం కోల్పోయి ఛౌడుబారుతుందని వీటి వాడకానికి స్వస్తి పలకాలని సూచించారు. సేంద్రీయ పద్దతులైన పశువుల పెంట, పచ్చిరొట్ట విత్తనాల సాగుచేసి పూతదశలో కలియదున్నడం వలన భూసారంపెరిగి నీటిసామార్థ్యం పెరుగుతుందని, దీంతో ప్రధాన పంటల సాగుతో నాణ్యమైన పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పంటలకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు సిఫారస్ మేరకు వినియోగించాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ, సాంకేతిక సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పాటించి అధికదిగుబడులు సాధించి అభివృద్దిని సాధించాలని మల్యాల కెవికె శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, కిషోర్‌కుమార్ రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, టెక్నికల్ ఏఓ రాజు, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, మండల విస్థరణ అధికారులు మేఘన, రాజ్యలక్ష్మీ, పూజిత, కిరణ్, రైతులు, తదితరులున్నారు.

# బికెఎంయు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*గార్ల, మే23 ప్రభాతవార్త:*

తొర్రూరు డివిజన్‌లో జూన్8న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం(బికెఎంయు) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నల్లమల్ల గిరిప్రసాద్ భవన్‌లో జంపాల వెంకన్న అద్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతి అడ్డాగా మారిందని ఆయన ఆరోపిస్తు అవినీతిపై సమగ్రవిచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారన్నారు. ఉపాధికూలీలకు యేడాదిలో 200రోజులు పనికల్పించాలని, రోజుకు 600రూపాయల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. జూన్8న తొర్రూరులో జరిగే జిల్లా 3వ మహాసభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్ణయాలు చేయనున్నారని, ఉపాధిహామీ కార్మికుల, రైతాంగం కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు చేస్తుందని, జిల్లావ్యాప్తంగా ఉపాధిహామీ కూలీలు అత్యదిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బికెఎంయు జిల్లా అద్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులు జంపాల వెంకన్న, ధరావత్ వీరన్న, ఇల్లుటూరి వెంకన్న, గుగులోత్ శత్రు, సపావత్ నరేష్, సరిమర్తి నాగరాజు, చిర్ర వెంకటేష్, నాగయ్య, తదితరులున్నారు.




# మొక్కలను నాటి పర్యవరణాన్ని సంరక్షించాలి

## -జిల్లా పశుసంవర్థక శాఖ జెడి డా.విజయభాస్కర్

*నెక్కొండ, మే 23, ప్రభాతవార్త*

మొక్కలు నాటి పర్యవరణాన్ని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా పశుసంవర్థక శాఖ జెడి డా.విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ జీవ వైవిద్య దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా పశుసంవర్థ శాఖ అధికారి కార్యాలయం ప్రాంగణంలో జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.కలకోట్ల విజయభాస్కర్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహిత వన ప్రేమికుడు సమ్మయ్య భవిష్యత్ తరాలకు ఉపయోగపడే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు పశువులను, పక్షులను, ప్రాణకోటి జీవులకు చెట్టే జీవనాధానమని వేప, రావి, ఉసిరి, మర్రి, నేరేడు పండ్ల మొక్కలు నాటించడం జరిగిందని వన ప్రేమికుడు సమ్మయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డా.బి.వినయ్, సూపర్డెంట్ సత్రం ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బి.హరి, వీడివో ఎన్.శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, హమీద్, రికార్డు అసిస్టెంట్ వి.రాజేంద్రన్, టైపిస్టు సయ్యద్‌సాకీర్.కే.వేణు, ఆఫీస్ సబార్డెనెంట్ జి.శ్రీనివాస్, డీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

*పరకాల మే 23 (ప్రభాత వార్త)*

రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్ లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హన్మకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేస్తా అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించా లన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్పారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హన్మకొండ జిల్లాలో హన్మకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్ సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ బస్ ల విధానం పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### టి జి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

*మే 23. ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

విద్యుత్ బస్ ల వల్ల ఆర్టీసీ లో ఒక్క ఉద్యోగం పోదని ఆర్టిసి యాజమాన్యం, ప్రభుత్వం పదే, పదే ప్రకటిస్తున్నాయి. తెలంగాణ కు పిఎం ఈ డ్రైవ్ పథకం లో భాగంగా 2000 బస్ లు తెలంగాణ రాజధాని హైదరాబాద్ కు కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి గారు హెచ్. డి. కుమారస్వామి నిన్న ప్రకటన చేసారు. ప్రధానమంత్రి ఈ బస్ పథకం లో మొత్తం బస్ లు జి సి సి ( గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు) పద్ధతి లోనే తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం చేసింది. 2000 విద్యుత్ బస్ లు జి సి సి పద్ధతి లో కాకుండా ఆర్టీసీ కార్మికులతోనే నడిపేలాగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం చేసిందా? హైదరాబాద్ కు రానున్న విద్యుత్ బస్ లు నడిపేది ఆర్టీసీ డ్రైవర్లా? లేక విద్యుత్ బస్ లు నడిపే కంపెనీ నే డ్రైవర్స్ ను ఏర్పాటు చేస్తుందా? అలాగే బస్ ల మైంటెనెయన్స్ ను ప్రైవేట్ సంస్థ లే చేసుకుంటాయా? లేక ఆర్టీసీ మెకానిక్ ల కు శిక్షణ ఇచ్చి విద్యుత్ బస్ ల మెయిటెనెయన్స్ చేపిస్తారా? అనేది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు ) డిమాండ్ చేస్తున్నది. కేంద్ర విద్యుత్ బస్ ల స్కీమ్ లో అవసరమైన మార్పులు చేసి, ఆర్టీసీ లే విద్యుత్ బస్ లు కొని, ఆపరేషన్, నిర్వహణ చేసేలా మార్పు చేయాలి, అందుకు అవసరం అయిన డబ్బులు ఆర్టీసీ లకు ఇవ్వాలి. ప్రైవేట్ విద్యుత్ బస్ ల కంపెనీ లకు ఇస్తున్న సబ్సిడీ లను ఆర్టీసీ లకు ఇవ్వడం తో పాటు ఆదాయానికి, ఆపరేషన్ ఖర్చు కు మధ్య ఉన్న తేడాను వైబిలిటీ గ్యాప్ ఫండ్ గా ఆర్టీసీ లకు ఇవ్వాలి. కేంద్ర విద్యుత్ విధానం లో ఈ విధమైన మార్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో చర్చించి ఆమోదింపచేయాలి. అలా మార్పు జరగకపోతే, విద్యుత్ బస్ ల వల్ల ఖచ్చితంగా ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్ లు, మెకానిక్ లు ఎక్కువ తేలి, వారి ఉద్యోగ భద్రత ప్రమాదం లో పడడం ఖాయం. అందుకని తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్ బస్ లు ఏ ప్రాతిపదికన తీసుకొంటున్నారో, ఆర్టీసీ కార్మికుల ఉద్యోగాలు ఎలా కాపాడతారో స్పష్టత ఇవ్వాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కమిటీ కోరుతున్నది. ఆర్టీసీ కార్మిక సంఘాలు ఎవరు వచ్చి కలిసినా మేము చర్చిస్తామని ప్రభుత్వం ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రకటన చేసింది. ఆర్థిక భారం కాని 13 సమస్యల తో పాటు అనేక సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రం ద్వారా రవాణా మంత్రి గారి దృష్టి కి ఎస్ డబ్ల్యూ ఎఫ్ తీసుకొచ్చింది. కాని ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయకుండా, పాత వెల్ఫేర్ కమిటీ ల సమావేశాన్ని నిర్వహించడం సరైంది కాదని, ఆర్టీసీ లో కార్మిక



సంఘాలు పై ఉన్న ఆంక్షలు వెంటనే ఎత్తి వేయాలని, ఆర్టీసీ లో ఎన్నికలు నిర్వహయించాలని, ఇతర డిమాండ్స్ కూడా సత్వరమే పరిష్కారం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వీరాంజనేయులు వి ఎస్ రావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సరస్వతీ పుష్కరాలకు భారీగా పెరిగిన రద్దీ

### కాళేశ్వరం కు తొమ్మిదవ రోజు శుక్రవారం 22,277 మంది ఆర్టీసీ ప్రయాణికులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మే 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు శుక్రవారం 9వ రోజు రాత్రి 8 గంటల వరకు 22,278 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఆర్టిసి వరంగల్ రీజియన్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులు రోజురోజుకు పెరుగుతున్నారని



మొదటి రోజు 6,500 మంది, రెండవ రోజు 10,000, మూడవరోజు 15000, నాల్గవ రోజు 21,800, 5వ రోజు 18,924 ఆరవ రోజు 14,272, ఏడవ రోజు 16,960, 8వ రోజు 17,615. తొమ్మిది రోజు 22,2 77 ఇలా రోజురోజుకు పుష్కర ప్రయాణికులు పెరుగుతున్నారని అన్నారు. తొమ్మిదవ రోజు రాత్రి 8 గంటల వరకు వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల నుండి 376 బస్సుల లో ప్రయాణించారని అత్యధికంగా హనుమకొండ, భూపాలపల్లి నుండి ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. పెరుగుతున్న రద్దీ కనుగుణంగా బస్సులను నడుపుతున్నామని బస్సులలో మహిళా ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారని వారందరూ మహాలక్ష్మి ్మ పథకం బస్సుల్లో ప్రయాణిస్తూ అధిక సంఖ్యలో పుష్కర స్నానాలకు వెళ్తున్నారని అన్నారు. మహాలక్ష్మి ్మ పథకం వల్ల ఆర్టీసీకి అధిక ఆదాయం వస్తుందని ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రద్దీ కనుగుణంగా బస్సులను రిజర్వ్గా ఉంచమని అన్నారు. కాబట్టి సరస్వతి పుష్కర స్థానాలకు వెళ్లే ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షి తంగా క్షేమంగా గమ్యస్థానం చేరాలని ప్రైవేటు వాహనం వద్దు, ఆర్టీసీ బస్సు ముద్దు అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. హన్మకొండ బస్టాండ్ లో ఎప్పటికప్పుడు పుష్కర బస్సుల ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు తగు సూచనలు ఇస్తున్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీత భాస్కర్‌కు ఘనసన్మానం

*జనగామ, మే 23 ప్రభాతవార్త :*

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత నిర్మల భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. శుక్రవారం పట్టణంలోని విజయ ఫంక్షన్‌హాల్ లో దళితరత్న అవార్డు గ్రహీత నిర్మల భాస్కర్‌ను ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాలు పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా నిర్మల భాస్కర్ మాట్లాడుతూ 30సంవత్సరాల ఎంఆర్పిఎస్ ఉద్యమంలో పాల్గొని అహర్నిశలు పనిచేసిన తనను గుర్తించి ప్రభుత్వం వారు అందించిన దళితరత్న అవార్డును బట్టి గౌరవప్రదంగా సన్మానించడానికి విచ్చేసిన ఎమ్మెస్పి, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాగల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు సుద్దాల కుమారస్వామి మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు తాళ్లపెల్లి కుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరు నాగేష్, వర్ధన్ విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల కిషోర్, ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు గద్దం సోమరాజు, వీహెచ్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు బొట్ల మహేష్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవగాహన కార్యక్రమం

**నడికూడ, మే 23,ప్రభాతవార్త:**

నడికూడా మండల రైతు వేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా"లీ. మధు"మరియు డా"శ్రీహరి ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి 6 అంశాల పైన ముఖ్యంగా మాట్లడటం జరిగింది. వాటిలో తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించడంఅవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, రసీదులను భద్రపరచడం వలన కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందడం గూర్చి,సాగు నీటిని ఆదా చేయడం, భావితరాలకు అందించండిపంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం గూర్చి ముఖ్యంగా మాట్లాడారు.యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్లత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరు ధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు. నీటిని ఆదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50 నుండి 60 శాతం నీటిని సంరక్షి ంచుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి హాజరైన వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, మరియు పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడ వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాదారపు. రామకృష్ణ, జోరు ప్రశాంత్, కిన్నెర చికిత, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మరియు రైతు సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.




## మావోయిస్టుల హత్యలు పోలీస్ హత్యలే

**ఎన్కౌం టర్ల పై సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలి...**

**.మారు పాక అనిల్ కుమార్డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.....**

**.ప్రభాత వార్త ఎల్కతుర్తి :**

మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, అలియాస్ గంగన్న మరో పాతిక మందికి పైగా అమాయక ఆదివాసీలను చంపడం బాధాకరమని ఎన్కౌంటర్ల అన్ని పోలీస్ హత్యలేన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ అమాయక ప్రజలను హింసిస్తూ చంపుతున్నారని అనిల్ కుమార్ అన్నారు వారు మాట్లాడుతూ జరిగిన ఎన్కౌంటర్లోని సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలని దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అని అన్నారు.శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్, మండల సహాయ కార్యదర్శి మర్రి విజయ్, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫహల్గా మ్ ఉగ్రవాద నేరస్తుల ఉనికిని సైతం పసిగట్టి శిక్షి ంచ లేని పాలకులు మావోయిస్టుల పేరుతో ఆదివాసీలను, మావోయిస్టుల్ని హత్య చేసి గర్వంగా ప్రకటన ఇవ్వడం ఫాసిస్టు నీతికి నిదర్శనం అని అన్నారు.అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన "ఆపరేషన్ కగార్" నేడు హత్యాకాండకి బహిరంగ లైసెన్స్ ఇవ్వడం దారణమైన చర్యగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి గా తీవ్రంగా ఖండిస్తున్నము అని అన్నారు... ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో కేంద్ర సాయుధ బలగాల కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 27 మందికి పైగా మృతి చెందినట్లు తెల్సింది. అయితే నంబాల కేశవరావు అలియాస్ గంగన్న ఒడిస్సా లో అనారోగ్యంతో ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి హత్య చేశారు.ఒకవైపు శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్న సమయంలో ఇలాంటి దారుణనికి ఒడిగట్టడం ఫాసిస్టు నీతిని వెల్లడి చేస్తున్నది. ఆపరేషన్ కగార్ ఆపాలని మేధో వర్గాలు, ప్రజాతంత్ర వాదులు బుద్ధి జీవులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర సర్కార్ ని కోరుతున్నా మోడీ, అమిత్ షాల ప్రభుత్వం స్పందించక పోగా తమ నరమే ధాన్ని తీవ్రతరం చేసింది. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అంతిమంగా అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్ట డానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని అన్నారు. ఈ సమావేశంలో నిమ్మల మనోహర్ ఆరెపల్లి చంద్రమోళి, మోహన్ రెడ్డి, అంబాలబాల స్వామి, వేముల కుమారస్వామి, వేముల కృష్ణకర్ తదితరులు పాల్గొన్నారు




## పోలిసు కళాకారులచే సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమము....

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజున పోలీస్ కళాకారులచే సైబర్ నేరాలు బాల్య వివాహాలు బాల కార్మికులు మత్తు పానీయాలు అంబర్ అంబర్ గుట్కా గంజాయి గుడుంబా లాంటి వాటికి యువత దూరంగా ఉండాలని తిమ్మాపూర్ గ్రామములో పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలియజేశారు ఈ యొక్క అవేర్నెస్ ప్రోగ్రాంని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సాయం కాలం ఆరు గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొవిజనల్ ఎస్సై సుజిత్ కానిస్టేబుల్ బక్కయ్య పోలీస్ కళాకారులు పాల్గొన్నారు....



## ముల్కనూర్ సిపిఐ కళాబృందం

**భీమదేవరపల్లి మే22 ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో సిపిఐ కళాబృందం ప్రదర్శ న నిర్వహించారు. శుక్రవారం రోజున ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ మెంబర్ ఆదర శ్రీనివాస్ ఆధ్వర్యంలో హసన్పర్తి మండలంలో ఈనెల 26, 27న సిపిఐ మహాసభలపై జిల్లా వ్యాప్తంగా కళాబృందం ఆటపాటలతో ప్రదర్శన నిర్వహించి మహాసభలు విజయవంతం చేయాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కళాబృంద సభ్యులు, మండల సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వరంగల్ వార్త

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

**సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి.**

**ప్రబత వార్త ఎల్కతుర్తి**

మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సఖి వన్ స్టాప్ సెంటర్



సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని ఐదు రకాల సేవలు కౌన్సిలింగ్ సహాయం, న్యాయ, వైద్య, పోలీస్,తాత్కాలికవసతి ఇలా ఐదు రకాల సేవలు గురించి వివరించారు సఖి సెంటర్ 24 గంటలు పనిచేస్తుందని సమస్య ఉన్న మహిళలు 181 మహిళ హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ నెంబర్ 1098, 08702452112 ,7382983088 అను నెంబర్లకు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో సీసీలు, ఏ,సఖి కేసు వర్కర్ అనూష , తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ జిల్లా డిఈఓ వాసంతి ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కి ట్రైనింగ్

**ట్రైనింగ్ సెక్షన్ ముఖ్యఅతిథిగా డాక్టర్ బరుపాటి గోపి**

**ప్రభాతవార్త సుబేదారి:**

శుక్రవారం రోజు శుక్రవారం రోజు అనుమకొండ జిల్లా డిఈఓ వాసంతి పర్యవేక్షణలో జిల్లాకు చెందిన 60 గవర్నమెంట్ స్కూల్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కి మోటివేటర్ డాక్టర్ బారు పార్టీ గోపి ఆధ్వర్యంలో స్ట్రెస్ మేనేజ్మెంట్ లైఫ్ మేనేజ్మెంట్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది వారి వారి స్కూల్లో విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించే విధంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ప్రోత్సహించాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న బరపాటిగోపి పిఈటిలను మోటివేట్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సునీత డిఆర్పీలు లక్ష్మీ ్మనారాయణ రామ్ కిరణ్ కృష్ణమూర్తి తో పాటు హనుమకొండ జిల్లా పిఈటిలు పాల్గొన్నారు





# జనగామ వార్త

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**జనగామ టౌన్, మే 23 (ప్రభాతవార్త) :**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 378 విద్యార్థులకు గాను 34మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా 344మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 55ద్యార్థులకు గాను ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 49మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. శుక్రవారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ దేవరుప్పుల, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డీఈసీ సభ్యులు జనగామలోని పరీక్ష కేంద్రంతోపాటు స్టేషన్ఘన్పూర్‌లోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామలోని పరీక్ష కేంద్రాలను, ఘన్పూర్ స్టేషన్ లోని పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు తెలియచేశారు.

## విత్తనాలు అధికధరలకు విక్రయించరాదు

### - తహసిల్దార్ రామారావు

**తరిగొప్పుల, మే 23 (ప్రభాతవార్త) :**

విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, పారదర్శకంగా వ్యవహరించాలని తహసీల్దార్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం, అలాగే శ్రీ రాజరాజేశ్వరీ సీడ్స్, ఫర్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, తహసీల్దార్ అధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టికబోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్లవద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రశీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన పలువురు రైతులకు తానే స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఎక్కడ కొన్నారు? ఎంతకు కొన్నారు? విత్తనాలకు అదనంగా నగదు ఏమైనా చెల్లించారా? ఈ విత్తన రకమే అని ఎలా తెలిసింది? గత సీజన్‌లో ఏం వేశారు? రాబడి ఎంత వచ్చింది? బీటీ-3 రకం విత్తనాల అమ్మకాలు ఎక్కడైనా జరుగుతున్నాయా? అలాంటి వాటిని కొనుగోలు చేశారా? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రైతు పండుగ రాజు, స్పందిస్తూ.. ఆగ్రోస్ శ్రీ రాజరాజేశ్వరీ దుకాణాల్లో కొనుగోలు చేశామని, నాలుగు, ఐదు రకాల విత్తనాలు తీసుకున్నామని, ఒక్కొక్క ప్యాకెట్ రూ.900లకు కొనుగోలు చేశామని, పక్క రైతులు వాడారని, దిగుబడి బాగా వచ్చిందని, అందుకే ఆ రకమే కొనుగోలు చేశామని, గత సీజన్‌లో కూడా రాబడి అధికంగా వచ్చిందని, అదనంగా నగదు అసలు చెల్లించలేదని, బీటీ-3రకం విత్తనాలు ఎక్కడా కూడాలేవని రైతులు తహసీల్దార్ కు వివరించారు. అందుకు గాను బీటీ-3 విత్తనాలు ఎక్కడా కూడా ఉపయోగించడానికి వీల్లేదని, అవి ఇంకా ప్రభుత్వ ఆమోదం పొందలేదని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వారి గ్రామాల్లోని రైతులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మనోహర్, ఎస్ఐ శ్రీదేవి పాల్గొన్నారు.



# మాదిగలంతా ఏకమై కడియంను పర్వతగిరికి పంపిస్తాం..!

### - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :**

మాదిగలంతా ఏకమై కడియం శ్రీహరి కి ఓటమి చూపించి పర్వతగిరికి పార్సిల్ చేస్తామని మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో వై.కుమార్‌గౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ నడిపిస్తుందని, అందులో భాగంగానే కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాళేశ్వరం కమిషన్ పేరుమీద కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ఒక గొప్ప ప్రాజెక్ట్ అని స్వయాన సుప్రీంకోర్టు యే చెప్పిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. మేడిగడ్డలో ఒకరెండు పిల్లర్లు పగుళ్ళు బారితే మొత్తమే కూలిపోయిందని దుష్ప్రచారం చేశారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీకి రైతులపట్ల ప్రేమఉంటే దానిని బాగుచేసి రైతులకు నీళ్ళు ఇవ్వాల్సింది పోయి, ఎలా అయిన కేసీఆర్‌ని బద్నాం చేయాలని కావాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మేస్థితిలో లేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ 18లక్షల ఏకరాలకుపైగా సాగునీరు అందించి, సుమారుగా 22 జిల్లాల రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన మహత్తర ప్రాజెక్ట్ కాళేశ్వరం అని, తెలంగాణ సస్యశ్యామల చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది అని తెలిపారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో డైవర్ట్ పాలిటిక్స్ చేసిన కాంగ్రెస్ మళ్ళీ అదే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. కడియం శ్రీహరి దళితులను చీల్చాలని కుట్రలు పన్నుతున్నాడని, అలాంటి పనులు చేస్తే ఊరుకునేది, సహించేది లేదన్నారు. గతంలో ఎమ్మార్పీఎస్‌కు వ్యతిరేకంగా మాదిగ ప్రొటెక్షన్ ఫోర్స్ అని మాదిగలను చీల్చే ప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఇప్పుడు కూడా దళితులను విచ్ఛిన్నంచేసి మాదిగల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తు కడియం కుటుంబ రాజకీయ ఎదుగుదల కోసం దళితులను మోసం చేయాలని చూస్తే తగిన బుద్ది చెప్తాం ఖబడ్దార్ అని హెచ్చరించారు. దమ్ముంటే రాజీనామాచేసి ఉప ఎన్నికలకు రావాలని, పార్టీలకతీతంగా నిన్ను ఓడగొట్టి మాదిగల సత్తా చూపించడానికి సిద్ధంగా ఉన్నారని, పైకి గంభీరంగా కనిపించే కడియం శ్రీహరి లోలోపల ఉపఎన్నికల భయం పట్టుకుందని, ఎక్కడ నన్ను ఓడగొట్టి పర్వతగిరి పంపిస్తారో అని లోలోపల భయపడుతున్నారన్నారు. ఇప్పటికే చాలా సార్లు సవాలు చేశా, మళ్లి చేస్తున్నా నియోజకవర్గంలో ఏ గ్రామం అయిన వెల్దాం, ఆఊరు కూడా నువ్వే ఎంచుకో నేను ఏం అభివృద్ది చేశానో, నువ్వేమో అభివృద్ది చేసావో బొడ్రాయి దగ్గర చర్చకు కుర్చుందామన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, అభివృద్దికోసం పార్టీ మారినా అని చెప్పున్నవు కదా, నువ్వు ఎమ్మెల్యే అయ్యాక చేసిన అభివృద్ది ఏంటో చూపించు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అండతో గెలిచిన కడియం శ్రీహరి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రా.... నువ్వో నేనో చూసుకుందాం అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండలపార్టీ ఇంచార్జ్ వై.కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ముసిపట్ల విజయ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్‌గౌడ్, ఎర్ర బాలరాజ్, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సతయ్య, కావటి రాజయ్య, జీడికంటి శ్రీనివాస్, బొంగు ఐలయ్య, ఆంజనేయులు దుబ్బాక నరసింహులు బాల్నె పరశురాములు పాల్గొన్నారు.



## పేదల కష్టాలను తీర్చేపార్టీ కాంగ్రెస్..

### - పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :**

పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 42మంది కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు 42లక్షల 04వేల 872రూపాయల విలువగల చెక్కులను, అలాగే 13మంది సీఎం సహాయనిధి లబ్దిదారులకు 9లక్షల 36వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 400మంది లబ్దిదారులకు సుమారు 4కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తీలు కడుతు పేదప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆదాయానికి మించి ఖర్చులు ఉండడం వల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ, సన్నాలు పండించే రైతులకుక్వింటాకు 500బోనస్, ఎకరానికి 12వేల రూపాయల రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని అందులో భాగంగానే మహిళకు ఫ్రీబస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పేదవర్గాల ఆకలిని గుర్తించి వారికి కడుపునిండా అన్నంపెట్టాలనే ఆలోచనతో రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్‌కార్డు దారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఇప్పటికే 800కోట్ల అభివృద్ది పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్దిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, తహసీల్దార్ ఎండీ మోసిన్, ఎంపీడీఓ శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎమ్మెల్యే కడియం

**రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలంలోని బాంజీపేట గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకల్లో భాగంగా గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు రమేష్, చెరుకు వెంకటేశ్వర్లు, గొరిగె రవి, గైని శ్రీనివాస్, బిక్షపతి, కొలుపుల రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు

### నూతన కేడీసీసీ బ్యాంకు భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు వేలకోట్ల లాభాలలో ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, కే డి సి సి బి రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు రవీందర్రావు అన్నారు. శుక్రవారం కే డి సి సి బి బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రెండున్నర కోట్ల వ్యయంతో కేడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణంతో రైతులకు ఖాతాదారులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని, భారతదేశంలోనే సహకార సంఘాలకు మంచి గుర్తింపు ఉందని, ఈ సంవత్సరం 121 ఒక కోట్ల లాభం సాధించిందన్నారు. జిల్లాలో నాలుగు సొసైటీలకు 5 ఎకరాల స్థలమించి సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు దీనికి కలెక్టర్ ముందుండి సహకారం అందించారని పేర్కొన్నారు. సహకార సంఘాలతో రైతులు ఎంతో దిన దినం అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లించడం తెలంగాణ రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ముందంజలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కేడిసిసిబి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పింగళి రమేష్, జిల్లా డైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డిసిఒ శ్రీ మాల, మచ్చిడి మోహన్ రెడ్డి, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ,



డీజీఎం బ్రహ్మానం దరావు, సింగిల్ విండో చైర్మన్లు విజయభాస్కర్ రెడ్డి, దేవరనేని మోహన్ రావు, జూపల్లి సందీప్ రావు, కోట వీణ రాజమల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, గోపాలరావు, సీఈవోలు వడ్లకొండ రమేష్, బూరుగు సంతోష్ , బొంగోని శంకరయ్య గౌడ్, నభోద్దీన్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే భోధనాభ్యసన ప్రక్రియలు, విద్యా ర్థుల అభివృద్ధి తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిలో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొము రయ్య సూచించారు. పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాలకు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించేలా, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా బోధనాభ్యాస ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, పెద్దపల్లి మండల విద్యాధి



.కారి సురేందర్ కుమార్, డిసిబి సెక్రటరీ హన్మంతు, జిల్లా సెక్టోరల్ అధికారులు పిఎం షేక్, పెద్దపల్లి బాలికల జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు ఎదుగుదలను ఓర్వలేకనే విమర్శలు

### మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సతీమణిపై విమర్శలు చేస్తే తాట తీస్తాం
### ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేక కొంత మంది విమర్శలు చేస్తున్నారని, అనవసరపు రాద్ధాంతం చేస్తూ మంత్రిని బద్నాం చేసేందుకు ఉవ్విలూరుతున్నారని ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్, సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రటరీ దశరథం గౌడ్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్ అన్నారు. ఐఎన్‌టియుసి ఓసిపి 3 ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన యైటింక్లయిన్‌కాలనీలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కుల మతాలకు అతీతమైన ప్రజల పక్షపాతి మంత్రి శ్రీధర్‌బాబు అని, ఏ పార్టీల్కోనైనా స్వల్ప మిత్ర వైరుధ్యాలు సహజమేనని, కానీ కొంత మంది ప్రజల ఆదరణకు నోచుకోని, నాయకులమని చెప్పుకొని తిరిగే వారు కూడా తమ పార్టీ అంతర్గత విషయాల్లో తలదూర్చడం ఏ రాజకీయ నీతో స్పష్టం చేయాలన్నారు. అంతేగాకుండా మంత్రి శ్రీధర్‌బాబు సతీమణిపై సైతం విమర్శలు చేస్తున్నారని, ఆమె భారత దేశ బ్యూరో క్రాట్స్ చరిత్రలోనే అత్యంత వివాద రహితురాలుగా ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు, మన్ననలను పొందిన గొప్ప నిస్వార్థ మానవతా మూర్తి అని కొనియాడారు. మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సతీమణిపై విమర్శలు చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల సమ్మయ్య, కొంగర రవీందర్, వానాల అశోక్, వంగ సురేష్, కిషన్ నాయక్, వీరారెడ్డి, కృష్ణ, అనిల్ నాయక్, పోచంపల్లి మధు, మధుసూదన్, పింగిలి సుదర్శన్, గట్ల తిరుపతి రెడ్డి, రాసకట్ల సదానందం, ఒరె కొమురయ్య, సంపత్ రెడ్డి, నరసింహా రెడ్డి, కుమార్, కే.రాజేందర్, నక్క శ్రీనివాస్, కంచర్ల మురళీ, సదన్న తదితరులున్నారు.

# కష్టాన్ని దోచుకుంటూ అరకొర జీతాల్లోనూ కోతలు

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఇచ్చే అరకొర జీతంలోనూ కోత పెడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. లెక్కల్లో మాత్రం పూర్తిగా చెల్లిస్తున్నట్లు చూపుతున్నారని ఇలా నెలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.2.60 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిపై కార్మిక సంఘాల నేతలు పలుమార్లు వైద్య, విద్య సంచాలకులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారని, గతేడాది కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి జీవో ప్రకారం వేతనాలు అందడం లేదని, చర్య తీసుకోవాలని కోరారని, అయితే గత సర్కారు స్పందించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మరోమారు కార్మికులంతా ఇటీవల డిఎంఈని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారని, ఈ విషయంలో



వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర కార్మిక శాఖ ఉన్నతాధికారులకు కూడా లేఖలు రాశారని, కార్మికుల వేతనాల నుంచి పిఎఫ్, ఈఎస్ఐ పేరిట కట్ చేస్తున్న మొత్తాన్ని కూడా సరిగా జమా చేయడం లేదని, ఒక్కో కార్మికుడి వేతనం నుంచి ఆ రెండిటి పేరిట రూ.5,507 కట్ చేయడం సరికాదన్నారు.

# పెద్దపల్లి వార్త

### రహదారిని ఆనుకొని ఉన్న షెడ్ల తొలగింపు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని స్థానిక కూరగాయల మార్కెట్ ఎదురుగా మూలమలుపు వద్ద గల దుకాణాలు రాజీవ్ రహదారినీ ఆనుకొని ఏర్పాటు చేయగా శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ ఆదేశాల మేరకు సిబ్బంది ఉదయాన్నే చికెన్ సెంటర్ జాలిలను, షెడ్లను, తదితర వాటిని తొలగించారు. రాజీవ్ రహదారిని ఆనుకొని దుకాణదారులు ముందుకు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరు కూడా రహదారి పైన ఏర్పాటు చేయవద్దని కమిషనర్ సూచించారు. రోడ్డును ఆనుకొని ఉన్న వాటిని తొలగించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

### జనక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పూసాల

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను గోదావరిఖనిలోని నివాసంలో ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్‌టియుసి కార్యదర్శి పూసాల తిరుపతి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయనతో చర్చించారు.

### సింగరేణి అధికారుల సంఘం అత్యవసర సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల సంఘం ఆర్జీ 2, 3 ఏరియాల ప్రతినిధుల అత్యవసర సమావేశం ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఇసి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ హాజరయ్యారు. పిఆర్‌సి చెల్లింపు, ఉచిత విద్యుత్, ఫీజురియంబర్స్‌మెంట్, ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చేస్తున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## శిశు సదనంను ప్రారంభించిన సింగరేణి జీఎం

**భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త :** భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం శిశు సదనంను ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో వారి సౌకర్యం కోసం శిశు సదనంను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఈ సదనంలో ఆరు ఏళ్లలోపు పిల్లలకు కేర్ టేకర్ అందుబాటులో ఉంటారని, మంచి వాతావరణం, ఆటబొమ్మలు, బెడ్స్, ఏసీ, విలాసవంతంగా తయారు చేయటం జరిగిందన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ ఈ శిశు సదనం ఏర్పాటు వలన మాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ సదనం ఏర్పాటు వలన పని ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందని, ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం కవీంద్ర, డీజీఎం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డివైఎస్ఈ బాలరాజు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, బేతెల్లి మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్‌ను నియమించాలి

**భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా జీఎం పర్సనల్‌ను నియమించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిన ప్రజా ప్రభుత్వం అనంతరం సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మిక వర్గంకు అనేక ప్రయోజనాలను కల్పించటం జరిగిందని అన్నారు. అదే విధంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా లాబాల వాటాలో రూ. 5 వేలను బోనస్‌గా చెల్లించటం జరిగిందని, అదే విధంగా ఒక్క రూపాయి చెల్లించకుండా రూ. 40 లక్షల ప్రమాద భీమా వంటి పథకను అమలు చేయటం జరిగిందని వెల్లడించారు. సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో సుమారు 25 వేల మంది పనిచేస్తున్నారని వారి సమస్యలు, ప్రయోజనాల కల్పన కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా అధికారి లేనందున అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇందు కోసం సింగరేణి వ్యాప్తంగా జీఎం పర్సనల్‌తో పాటు ప్రతి ఏరియాలో అధికారిని నియమించాలని కోరారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులు బొగ్గు ఉత్పత్తి రంగంలో మరింత సహకారం అందిస్తారని అన్నారు.

## కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, మే23, ప్రభాతవార్త** భూపాలపల్లి ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి కోరారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటికే 1వ గనిలో మ్యాన్‌రైడింగ్ సిస్టంను విస్తరించాలని, ఇటీవల మరణించిన సిద్దార్ధ్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవటం కోసం ప్రతి కార్మికుడు నెల వేతనం నుండి 100 కట్ చేసేందుకు అన్ని కార్మిక సంఘాలు సహకరించాలని కోరారు. సింగరేణి క్వార్టర్స్‌లో దొంగల బెడద తీవ్రంగా ఉన్నందున సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అన్ని కాలనీలు, గనులకు వెళ్లే రోడ్ల వద్ద వీది దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎండీ క్వార్టర్స్ సమీపంలో డంప్‌యార్డు ఉన్నందున దుర్వాసన ఏర్పడి కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున మరో చోట డంప్ యార్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కొచ్చెర్ల రవికుమార్, సతీష్, శ్రీనివాస్, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో సమావేశం





**గణపురం మే 23 ప్రభాత వార్త** అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి ,మోరంచపల్లి గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ కొంతమంది రైతులు లారీలు సమయానికి రాక కల్లాలోనే వరి ధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సివిల్ సప్లై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులైన డీఎస్వో శ్రీనాథ్, డీమ్ సివిల్ సప్లై రాములు, డీసీవో వాల్యానాయక్ లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు సన్న వడ్లను దింపుకునేలా చూడాలని కోరారు. అదేవిధంగా, లారీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

# ముమ్మరంగా సాగుతున్న ఉపాధ్యాయులు శిక్షణ తరగతులు

### జిల్లాలో 1000 మందికి పైగా శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

### కోర్సు డైరెక్టర్లుగా ఎంఈఓలు

### శిక్షణ తరగతులను పర్యవేక్షి స్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

### గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు

**ములుగు, మే 23, ప్రభాతవార్త :** ఎఫ్ ఎల్ ఎన్ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు ములుగు జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జవహర్ నగర్ మోడల్ స్కూల్, చల్వాయి మోడల్ స్కూల్, ఏటూరునాగారం మండల కేంద్రాలలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. 2019 కోవిడ్ సమయంలో పాఠశాలల నిర్వహణ జరగకపోవడంతో ఆన్లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు బోధన జరిగింది. ఆ సమయంలో విద్యార్థులకు ప్రత్యక్ష బోధన లేని కారణంగా కొంత గ్యాప్ ఏర్పడిందని గ్రహించిన ప్రభుత్వం 2022!! 23 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు ప్రోగ్రాంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని రూపొందించింది. ఆ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. అనంతరం గత రెండేళ్లుగా ఎఫ్ఎల్ఎం ప్రోగ్రామ్ ఆధారంగా విద్యార్థులకు బోధన చేసిన ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పదవ తరగతి ఫలితాల్లో రెండుసార్లు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం, ఇంటర్మీడియట్ ఫలితాల్లో సైతం రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం ములుగు జిల్లాకు సాధ్యమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా న్యాస్, ఏసర్ సర్వే రిపోర్టుల ఆధారంగా విద్యార్థులు కొంతమేర వెనుకబాటుతనం ఉందని గ్రహించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరిగి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు మరోసారి శిక్షణ ఇచ్చి మరింత బలోపేతం చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మొదట స్టేట్ రిసోర్స్ పర్సన్ లకు ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులకు హైదరాబాదులో శిక్షణ ఇచ్చి జిల్లా కేంద్రాలలో తిరిగి డిఆర్పి లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ములుగు జిల్లాలో ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు 72 మంది ఎంఆర్పి లకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో నాలుగు కేంద్రాలలో 1101 మంది ఉపాధ్యాయులకు మొదటి దశలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. జవహర్ నగర్ మోడల్ స్కూల్లో 283 మంది ఎస్జీటీలకు, చల్వాయి మోడల్ స్కూల్లో 298 మంది స్కూల్ అసిస్టెంట్లకు, చల్వాయి హైస్కూల్లో 134 మంది స్కూల్ అసిస్టెంట్లు హెచ్ఎం లకు, ఎటురు నాగారం హైస్కూల్లో 386 మంది ఎగ్జిట్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. అటెండెన్స్ యాప్ తో సత్ఫలితాలు 100!! ఉపాధ్యాయుల హాజరుఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణా తరగతులకు హాజరయ్యే సందర్భంలో వారి అటెండెన్స్ నమోదుకు ప్రభుత్వము ప్రత్యేక అటెండెన్స్ యాప్ను రూపొందించింది. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో ఉదయం 9.30 గంటలకు చెక్ ఇన్ కావాల్సి ఉంటుంది. తిరిగి సాయంత్రం 5.30 గంటలకు చెక్ అవుట్ కావాల్సి ఉంటుంది. ఉపాధ్యాయుల అటెండెన్స్ను రాష్ట్రస్థాయిలో ప్రత్యేక సెల్ పర్యవేక్షి స్తుండడం గమనించదగ్గ విషయం. 20 మంది ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు శిక్షణా తరగతులకు హాజరుకాని ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు 20 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. వివిధ కారణాలతో శిక్షణకు హాజరుకానీ ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు ఇవ్వడంతో, మొదటి దశలో ఉపాధ్యా యులు నూటికి నూరు శాతం హాజరయ్యే పరిస్థితి నెలకొంది. ఉపాధ్యా యులు మొత్తంగా హాజరైతే శిక్షణ లక్ష్యాలు ప్రతి ఒక్కరికి చేరుతాయనే ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ అధికారి శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.



## జిల్లా అధ్యక్ష పదవి సూరపనేనికి ఇవ్వండి

### ఏబి పార్ట్స్ స్టేట్స్ కన్వీనర్ బడే.క్రిష్ణ.

### ప్రజల సమస్యలు పట్టని జిల్లా భాధ్యులు..

### అందరివాడు సూరపునేని...

**మంగపేట ప్రభాత వార్త :** ఎన్నో ఏళ్లుగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పటిష్టతకు పునాది వేసిన నాయకులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని ఆదిమ జాతి సేవా మండలి సమరభేరి స్టేట్ కన్వీనర్ బడే క్రిష్ణ మంత్రి సీతక్కను కోరారు. రెండు పర్యాయాలు ములుగు జిల్లా ఎమ్మెల్యేగా గెలుపొందిన మంత్రి సీతక్క ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో కీలక బాధ్యతలు చేపట్టినందువలన, జిల్లాకి ఎక్కువ సమయం కేటాయించలేకపోవడంతో ఆదివాసీల పట్ల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ్డాయని బడే.క్రిష్ణ అన్నారు.ప్రస్థుతం సీతక్క మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం వలన జిల్లాలోని సమస్యలు మంత్రి దృష్టిలో ఉంచడానికి ఆ పార్టీ జిల్లా అనుభవజ్ఞులైన వారిపై భాద్యతలు ఉండేవి,కాని జిల్లా అనుభవజ్ఞులు ప్రజల అభివృద్ధి వైపు కాకుండా తన ఆదాయమే ధ్యేయంగా మారారని తన ఆర్థిక ఎదుగుదలకే ప్రాదాన్యత నిచ్చి, వ్యాపారాలపై దృష్టి సారించారని,జిల్లా ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు.ప్రస్థుతం సీతక్క మంత్రిగా రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా పర్యటించడం వలన నియోజక వర్గంలోని ఆదివాసీల,అటవీ భూమి పట్టాలు ఎల్టీఆర్ పెండింగ్ కేసులు,వరద ముంపు గ్రామాల పునర్మిర్మాణం గోదావరి కరకట్ట నిర్మాణం, దొడ్ల మల్యాలు జంపన్న వాగు బ్రిడ్జి నిర్మాణం, అకాల వర్షాలకు రైతులకు నష్ట పరిహారాలు,వర్షాలకు కూలిన పేదల ఇళ్ళ నిర్మాణాలు,తదితర అంశాలపై దృష్టి పెట్టలేక పోతున్నారని, కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున. అదే పార్టీ నుండి ఏంఎల్ఏ గిరిజన మహిళ సీతక్క ఉన్నారు, పార్టీ జిల్లా అధ్యక్షులు గిరిజనేతరులకు ఇస్తున్నారు, వారిలో కొన్ని పేర్లు పత్రికా ప్రకటనల ద్వారా చూడటం జరిగిందని. వారిలో సూరపనేని నాగేశ్వరరావు రావు ఉన్నారనీ, ఆయన కుల, మత రాజకీయాలకు అతీతంగా అందరి అభివృద్ధే ధ్యేయంగా ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, అటూ ప్రజలకు దగ్గరగా ఉంటున్నారు. సూరపనేని నాగేశ్వరరావు ములుగు జిల్లా అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తే, ఆయన నియామకం ప్రజలకు ప్రభూత్వానికి వారధిగా ఉంటారని,గ్రామాలలోని ఆదివాసీ పనులు,సమస్యలు ప్రభుత్వానికీ,మంత్రి కి తెలియజేస్టారని .అందరి కి అందుబాటులో ఉండే సూరపనేని నాగేశ్వరరావు ని కాంగ్రెస్ పార్టీ ములు గు జిల్లా అధ్యాక్షులుగా నియామకం చెయ్యాలని మా అదివాసి సంఘం నుండి ఆయనకు మద్దతు ఇస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా బడే క్రిష్ణ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం సీరోలు, కురవి, మహబూబాబాద్ మండలంలోని కొత్తూరు, అయ్యగారిపల్లి, నేరడ, మాధాపురం గ్రామాల్లోని ఐకెపి సెంటర్‌లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా సంబందిత సెంటర్ నిర్వహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వర్షాలు పడే అవకాశం ఉన్నందున సెంటర్ నిర్వహకులు రైతులకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని సంచులు, టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఆన్‌లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్నచోటకు వెంటనే పంపాలని, హామాలీలను సిద్దంగా ఉంచుకోవాలని, లారీ కాంట్రాక్టర్‌లు, రైస్‌మిల్లర్లు, సెంటర్ నిర్వహకులు సంబందిత క్లస్టర్ సిబ్బంది సమన్వయంతో ఉండాలన్నారు. ప్రత్యేక



అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ, సందర్శనలు చేసి ఎలాంటి జాప్యం లేకుండా వారం రోజుల లోపు జిల్లాలో ధాన్యం కొనుగోలు లక్ష్యం చేరుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులకు వెంటనే డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

*మహబూబాబాద్ టౌన్,మే23,ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలోని ఏకశిల ఏంజెల్స్ స్కూల్‌లో జరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సైబర్‌క్రైమ్‌లపై షీ టీం, భరోసా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై సునంద, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాలు అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించేలా వారిని తీర్చిదిద్దాలని, విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండడం వలన నేరాలను అదుపుచేయవచ్చన్నారు. మహిళలు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ఫొటోలను షేర్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రి నెంబర్ 1930కి పిర్యాదు చేయాలన్నారు. సమస్య ఎదురైనప్పుడు తక్షణ సాయం కోసం డయల్ 100ను వినియోగించుకోవాలన్నారు. మహిళలు ఇతరుల నుండి ఇబ్బందులకు గురైనప్పుడు షీ టీం వాట్సప్ నెంబర్ 8712656935కి పిర్యాదు చేయాలన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికి టి-సెఫ్ యాప్ గురించి వివరించి ప్రతి ఒక్కరు దానిని ఉపయోగించుకొని ప్రయాణాలలో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్న, స్టాఫ్ జయశ్రీ, రేణుక, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్, సైబర్‌క్రైమ్ కానిస్టేబుల్ రమేష్‌లు పాల్గొన్నారు.


## బిజెపి పార్టీ బయ్యారం మండల కమిటీ ఏర్పాటు

*బయ్యారం,మే23,ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య, మండల ప్రబారి విమల్ జైన్ ఆదేశానుసారంగా బయ్యారం మండల బిజెపి పార్టీ కమిటీని మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ శుక్రవారం ప్రకటించారు. పార్టీ మండల ఉపాధ్యక్షులుగా బానోత్ రమేష్, పొలెబోయిన నరేష్, నద్దునూరి మంగమ్మ, జెర్రిపోతుల శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీనివాస్, ఊకే రామ్మూర్తి, కార్యదర్శులుగా సువర్ణపాక విజయ, దేరంగుల రాంబాబు, ఆదేపు జైప్రసాద్, బొల్లి రామ్మూర్తి, కోశాధికారిగా దాసరి క్రాంతితో పాటు 34మంది కార్యవర్గ సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేసి నియామక ఉత్వర్వులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మోకాళ్ల విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకే రామ్మూర్తి, జయ, క్రాంతికుమార్, చంద్రయ్య, వీరస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించడమే వృత్యంతర శిక్షణ లక్ష్యం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే23,ప్రభాతవార్త:*




ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించడమే వృత్యంతర శిక్షణ లక్ష్యం అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలు సమాజ నిర్మాతలని పాఠశాలలు ఆకర్షణీయంగా ఉండాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అన్వయించాలని, విద్యార్థులకు ఆయా విషయాల్లో నిర్ధేశించబడిన విద్యాప్రమాణాల సాధనకు ఉపాధ్యాయుడు అన్ని రకాలుగా సంసిద్ధతను కలిగి ఉండి బోధనాభ్యసన సామాగ్రిని తయారుచేసుకొని రాబోయే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్యను అందించుటకు ఉపాధ్యాయులు వృత్తి నిబ్ధతతో పనిచేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎసిజిఈ శ్రీరాములు, అప్పారావు, చంద్రశేఖర్ అజాద్, పూర్ణచందర్, సంతోష్, సతీష్, ప్రవీణ్, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.

## గ్రామపాలన పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

ఈ నెల 25న జరిగే గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్‌ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి పరీక్ష నిర్వహిస్తున్నారని ఈ నెల 25న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరుగుతుందని 152మంది పరీక్షకు హాజరవనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, మూత్రశాలలు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. అదేవిధంగా పరీక్ష ప్రశ్నపత్రాలను పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్ధేశిత ప్రాంతాలకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి మధార్, టౌన్ సిఐ దేవేందర్, కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త



## మున్సిప్ కోర్టు ఏర్పాటు చేయాలి

*మరిపెడ,మే23,ప్రభాతవార్త:*



మరిపెడ మండలకేంద్రంలో మున్సిప్ కోర్టు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాలగాని కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఐ 5వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మరిపెడను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వందపడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తిచేయాలని, మున్సిపాలిటి పరిధిలో వ్యాపారస్థులపై వేసే టాక్సీలను తగ్గించాలన్నారు. గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని పట్టణ ప్రాంత పేదలకు వర్తింపజేయాలని పలు తీర్మాణాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని తెలిపారు. ఈ నెల 25న సిపిఐ మండల ఏడవ మహాసభ బంగ్లాలో ఉంటుందని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, అంజి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మూడుశాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### -సొసైటి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి

*మరిపెడ,మే23,ప్రభాతవార్త:*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో క్రాఫ్ లోను తీసుకున్న రైతులు సకాలంలో వడ్డి చెల్లించి రెన్యువల్ చేయించుకొని మూడుశాతం రాయితీని సద్విని యోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి కోరారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులో ఆయన మాట్లాడుతూ సకాలంలో వడ్డీ చెల్లించిన వారికి ఏడుశాతం వడ్డీ మాత్రమే చెల్లించాల్సి వస్తుందన్నారు. రెన్యువల్ చేయించుకొని వారికి 13.75శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. అధనపు చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. రెన్యూవల్ చేయించుకునేవారు ఆధార్, పాన్, పహాని, 1బి, బ్యాంక్ బుక్, భూమి పాస్‌బుక్, రెండు ఫొటోలు తమ వెంట తీసుకొచ్చి సకాలంలో రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. ఆయన వెంట సొసైటి సిబ్బంది నరేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు న్యాయం చేయాలి

*మహబూబాబాద్ టౌన్,మే23,ప్రభాతవార్త:*

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ ఆదేశాల మేరకు గిరిజనుడు భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ కోరారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలోని శనిగపురం వీరారం తండాకు చెందిన 10వ వార్డు మాజీ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులకు సంబందించి వారసత్వ భూములు సర్వే నెంబర్ 275,278,279లలో సుమారు 20ఏకరాల భూమిని ప్రముఖ వైద్యుడు కబ్జాకు పాల్పడి అట్టి స్థలంలో ప్రైవేట్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నాడన్నారు. శ్రీను ఆశ్రయించగా వారు జిల్లా పోలీస్ యంత్రాంగానికి నోటీసులు జారి చేసి అట్టి భూమిపై పూర్తి విచారణ చేపట్టాలని అన్నట్లు తెలిపారు. అతనిపై గతంలో రూరల్ పోలీస్ స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్‌కు కూడా జాతీయ కమిషన్ నోటీసులు జారీ చేసి హైకోర్టు ఆదేశాల ప్రకారం చేసిన ఎంజైమెంట్ సర్వే ప్రకారం అతను చూపించిన భూములకు సంబందించిన భూమి కొనుగోలు డాక్యుమెంట్లను పరిశీలించాలని భూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు అట్టి భూమిలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు, క్రయ విక్రయాలు చేపట్టొద్దని తెలిపారని అన్నారు. ఇప్పటికైనా సదరు ప్రముఖ వైద్యుడు కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో భూక్యశ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో కాడేడ్లు మృతి

**-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఎడ్లు మృతిచెందాయని**

**-రైతుల ఆరోపణ**

చిన్నగూడూరు,మే23,ప్రభాతవార్త:



విద్యుత్‌ఘాతానికి గురై నాలుగు కాడేడ్లు మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన ప్రకారం ఎల్లంపేట గ్రామ శివారు బోటితండాకు చెందిన రైతులు ధర్మసోత్ మోహన్, హాలి వెంకన్న, గుగులోతు శ్రీనుకు చెందిన ఎడ్లను ఉదయం మేతకు వదిలిపెట్టగా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో శుక్రవారం వెతుకున్న క్రమంలో ఉగ్గంపల్లి శివారు పొలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి విద్యుత్ తీగెలు తెగిపడి ఉన్నాయి. పశువులు మేత మెత మెస్తున్న క్రమంలో విద్యుత్ తీగెలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయని బాధితులు బోరున విలపించారు. విద్యుత్ అధికారులు కరెంట్ స్థంభానికి ఉన్న కాసారం తెగిపోయినా నిర్లక్ష్యంగా తీగలతో చుట్టడంతో గాలివర్షానికి తీగెలు కిందపడి పశువులు మృతిచెందాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన పశువుల విలువ సుమారు 3లక్షల వరకు ఉంటుందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ అధికారులు తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు. చిన్నగూడూరు పశువైద్యాధికారి రామచంద్రం మాట్లాడుతూ విద్యుత్ సంస్థ నుండి ప్రతి పశువుకు రూ.40వేలు వస్తాయని పశువులను పంచనామా చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ పంపిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వీది కుక్కల స్వైర విహారం

**-భయాందోళనలో రోగులు**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రత కరువు**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వీది కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు భయాందోళనకు గురవుతున్నారు. గాయాలపాలై ఆసుపత్రికి వచ్చి చికిత్స చేసుకుందామంటే ఆసుపత్రిలో ఉన్న కుక్కలు మళ్లీ గాయాల పాలు చేస్తాయెమోనని రోగులు బిక్కుబిక్కు మంటూ చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం 3గంటలకు పెషంట్ అత్యవసర చికిత్సకై ఆసుపత్రికి వెళ్లగా అక్కడ ఉన్న వీదికుక్కను చూసి భయాందోళన చెందారు. ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారని జిల్లా ఆసుపత్రిలో ఇంత నిర్లక్ష్యంగా ఎందుకని భద్రతా సిబ్బంది ఎటుపోయారని ప్రజలు, రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక జబ్బుతో వస్తే మరోకటి జరిగేలా ఆసుపత్రిలో పరిస్థితి ఉందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఎంసి వార్డులో కుక్క కనిపించగా ఇదేంటని పెషంట్‌ల వెంట వచ్చిన వారు అడుగగా ఆసుపత్రి సిబ్బంది, ఇతర ఉద్యోగులు చూసిచూడనట్లు వ్యవరిస్తూ నిర్లక్ష్యంగా సమాదానం చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు చోరవచూపి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన భద్రత కల్పించాలని కోరుతున్నారు.

## సింగరేణి అధికారుల సంఘం అత్యవసర సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల సంఘం ఆర్జీ 2, 3 ఏరియాల ప్రతినిధుల అత్యవసర సమావేశం ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఇసి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ హాజరయ్యారు. పిఆర్‌సి చెల్లింపు, ఉచిత విద్యుత్, ఫీజురియంబర్స్‌మెంట్, ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చేస్తున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు.

## పొంచి ఉన్న ప్రమాదం

**-పట్టించుకోని అధికారులు**

నరసింహుల పేట22.. ప్రభాత వార్త:



మండల కేంద్రంలో విద్యుత్ కరెంటు తీగలు ఇంటికి ఆనుకొని ప్రమాదం కరంగా ఉన్నప్పటికీ ఎన్నోసార్లు సంబంధిత ఇంటి యజమాని అధికారులకు విన్నపిచ్చుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో బాధితుడు తమ కుటుం బాలకు ఏమైనా ప్రమాదం జరిగితే అధికారుల బాధ్యత వహించాల్సి వస్తుం దని బాధితులు వాపోతున్నారు ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం చోటు చేసు కోకుండా ఇంటి పై నుండి పోయిన విద్యుత్ స్తంభాన్ని మార్చి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని లేనిపక్షంలో అధికార నిరక్ష ్యంపై జిల్లా అధికా రులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని బాధితులు పేర్కొంటున్నారు.

## రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలు



నరసింహులపేట23.. ప్రభాత వార్త:

రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జయపురం మండల కేంద్రంలో ఆగ్రో సేవా కేంద్రం ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు 30 కేజీల ఒక బస్తాకు ధర 21 37 ఒక్క 30 కేజీలు బస్తా రెండున్నర ఎకరాలకు చల్లవచ్చని కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొచ్చి రైతు వేదిక కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ బాబు ఆగ్రోస్ నిర్వాకులు వేముల నరసింహారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

నెల్లికుదురు, మే 23, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో గల విత్తనాలు షాపు లను మండల వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీ లో పత్తి విత్తనాలు మరియు సీడ్ స్టాక్ రిజిస్టర్ లు మరియు బిల్లు బుక్స్ లను స్టాక్ సంబధించిన పిసిలను ఇన్వాయిస్‌లను వెరిఫై చేయడం జరిగింది ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఎస్ఐ రమేశ్ పాల్గొనడం జరిగింది .

# తొర్రూరు వార్త

## హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్**

నర్సింహులపేట23.. ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారులకు రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టి సంవత్సరన్నర కావస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచలేదన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శుభ కార్యక్రమానికి హాజరై అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలకు ఇచ్చిన హామీలు పరిష్కార సాధన కోసం ప్రజాపోరాటకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మద్దిరాల వీరస్వామి మల్లారెడ్డి వేణు తొండరాములు అనిల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

**-ఏఈ పాండు నాయక్**



నర్సింహులపేట23.. ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రజలకు రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఎల్ల ప్పుడూ సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండాలని ఏ ఈ పాండు నాయక్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ అంతరాయం కలగకుండా ఓవర్ లోడ్ నియం త్రిస్తూ ప్రజలకు ఎలాంటి కరెంటు ఇబ్బం దులు తలెత్తకుండా నూత నంగా 63 కె వి ఏ ట్రాన్స్ఫర్ ను మం డల కేంద్రంలో అమర్చడం జరిగిందని దీని ద్వారా మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తీరు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైనిస్పెక్టర్ కిషన్ లైన్మెన్ చలమయ్య జేఎల్ఎం సుధాకర్ సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించాలి

*గూడూరు, మే 23, ప్రభాతవార్త*

సమాజంలో జరుగుతున్న నేరాలపై వాటి నుండి రక్షణ కల్పించే చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని గూడూరు పిఎస్ఐ కోటేశ్వర్‌రావు సూచించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో



మండలంలోని ఎస్‌జిటి ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలకు నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రధానంగా మొబైల్ ఫోన్ల వినియోగం ఎక్కువగా ఉన్న ఈరోజుల్లో జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ మోసాల గురించి విద్యార్థులకు తరగతి గదుల్లో వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కోరారు. ఆడపిల్లలు, మహిళల పట్ల వ్యవహరించాల్సిన మంచి పద్దతుల గురించి, వారిపై చోటు చేసుకుంటున్న నేరాల గురించి, వారి భద్రత గురించి పలు సూచనలు చేసారు. పిఎస్ఐతో పాటు కానిస్టేబుళ్లు అమృ, రవిలు కూడా నేరాలకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, ఎమ్మార్పీలు రవిచంద్ర, ఆదినారాయణ, మనోహర్, శ్రీనివాస్, రవి, యాకయ్య, మమత, రజిత పాల్గొన్నారు.

## డిగ్రీలో ఆంగ్ల భాష బోధన క్రెడిట్స్ తగ్గించడాన్ని వ్యతిరేకిస్తున్నాం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :*

ఆంగ్ల బాష బోధనను డిగ్రీ మూడవ సంవత్సరం నుంచి తొలగిస్తూ, అదే విధంగా క్రెడిట్స్‌ను 20 నుంచి 12కు తగ్గించటాన్ని వ్యతిరేకిస్తూనట్టు" కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి.నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయ ఆంగ్ల



విభాగంలో తన అద్యక్షతన, ఆంగ్ల విభాగంలో శుక్రవారం యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజీల, అనుబంధ కళాశాలల ఆంగ్ల విభాగ అధ్యాపకులు, ఆంగ్ల బోధకులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్ తెలంగాణా ఉన్నత విద్యామండలి ఆన్లైన్‌లో సంబందిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని, దీని ప్రభావం నేటి పోటి ప్రపంచంలో విద్యార్ధిలో బాషా నైపుణ్యాలపై చాలా ఉంటుందని, వీదేశీ యూనివర్సిటీ లు ఆంగ్ల బాషలో 20క్రెడిట్స్ తప్పనిసరి చేసాయని, 20నుంచి 12 కు క్రెడిట్స్ తగ్గించటంతో వీదేశీ ఉన్నత విద్య అవకాశాలపై చాలాప్రభావం ఉంటుంది అని, ఇది విద్యార్ధికి నష్టదయాకం అన్నారు. కార్యక్రమంలో విభాగ అధిపతి డాక్టర్ బి.దీపా జ్యోతి, డాక్టర్ ఆర్. మేఘనా రావు, ఆచార్య సి. శారద, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.నవీన్, డాక్టర్ రామ్ భాస్కర్‌రాజు, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జులా సత్యం, డాక్టర్ చందు లాల్, డాక్టర్ సుజాత, డాక్టర్ డి.విజయప్రకాష్, డాక్టర్ హేప్సీబ్ పాల్గొన్నారు.

## ఎంబీఏ పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్ రామచంద్రం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 23 ప్రభాతవార్త :*

కాంపస్‌లోని కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పరిక్షా కేంద్రంలో జరుగుతున్న ఎం.బి.ఎ (నాల్గవ సెమిస్టర్) పరీక్షల నిర్వహణను రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణితో పాటు, డాక్టర్ ప్రగతి రిజిస్ట్రార్ వెంట ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛలో హైదరాబాద్‌ని విజయవంతం చేయండి

*పర్వతగిరి, మే 23, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులు తమ సమస్యల సాధన కోసం హైదరాబాద్‌లో 25న జరిగే రౌంట్ టేబుల్ సమావేశానికి అధిక సంఖ్యలో తరళిరావాలని వరంగల్




జిల్లా పర్వతగిరి మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి గరుగు రాజు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు అమలు చేయాలని రాజు కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన కోసం అధిక సంఖ్యలో తరళిరావాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫేస్టోలో పెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల మీడియా ఇంచార్జి ముదరకోల నాగరాజు, వడ్లకొండ రమేష్, తిరుమల్, ఇంచార్జి ముదురకోల నాగరాజు, వడ్లకొండ రమేష్, తిరుమల్‌రావు, హరికృష్ణ, బైరి అశోక్, బొట్ల మధు, బరిగెల విజయ, బూర శ్యామ్‌గౌడ్, బుద్దే నాగరాజు, గఫార్, కత్తుల శ్రీనివాస్, హర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి..

*జనగామ టౌన్, మే 23 ప్రభాతవార్త :*

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రమేష్ అన్నారు. జనగామ పట్టణంలో పుణ్యలోక మాత మహారాణి ఆలియాభాయ్ హోల్కర్ 300వ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సూర్యాపేట రోడ్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్ సందర్శించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు కత్తుల లక్ష్మీ ఆధ్వర్యంలో పిల్లలకు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి బీజేపీ అధ్యక్షుడు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని, పాకిస్తాన్ -భారత్ యుద్ధ వాతావరణంలో మహిళలే ముందుండి యుద్ధాన్ని నడిపించారని, యుద్ధంలో భారత్ ఘనవిజయం సాధించిందని, సింధూర్ ఆపరేషన్ ద్వారా భారతదేశం విలువలు ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, తోకల ఉమారాణి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు అనిల్‌గౌడ్, మాలతి, హరీష్, హరిప్రసాద్, సంతోష్, నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.








## అడక్కసి జీవో నెంబర్ టు ను రద్దు చేయాలి

*కొత్తగూడ మే 23 ప్రభాత వా*

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయల ఆధ్వర్యంలో మండలం లోని పోలారంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో శుక్రవారం జరుగుతున్నటువంటి ఎస్జీటీల శిక్షణ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పద్నాలుగు రామయ్య పాల్గొని ఆడ కోసి జీవో నెంబర్ 2 రద్దు చేయాలని అన్నారు. అలాగే కరపత్రాలను కూడా విడుదల చేశారు. వర్ణాంది రామయ్య



మాట్లాడుతూ అడక్కసి వలన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రమోషన్ యందు తీవ్ర నష్టం జరుగుతున్నదని ప్రకారం ప్రభుత్వం చేపట్టే వివిధ రకాల ఉద్యోగ ఉపాధ్యాయ నినాదాలు ప్రత్యేకంగా చేస్తుంది అడక్కసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దశలో తెలంగాణ వ్యాప్తంగా 3 వేల మంది ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులతో సంతకాల కార్యక్రమం కూడా చేయడం జరుగుతుందని అన్నారు. జీవో నెంబర్ 2 అడక్కసి విధానంను తొలగించి జీవో నెంబర్ 5 ని అమలు చేయాలి. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని , జీవో నెంబర్ త్రీ ప్రకారం ఏజెన్సీలో 100!! ప్రమోషన్లు స్థానిక గిరిజనులకి ఇవ్వాలి. కేజీబీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రెగ్యులర్ చేయాలి ట్రైబల్ వెల్ఫేర్ మరియు సోషల్ వెల్ఫేర్ యందు పనిచేస్తున్న సిఆర్టి లను స్కూల్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింప చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుమ్మడి లక్షీ మ్రనారాయణ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు మోకాళ్ళ వెంకన్న మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆలూరి శంకర్, కుంజ శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, గుగులోతు విజయేందర్, పడిగ రవి, కుంజ అరుణ, బుర్కా సుజాత, లావణ్య, రాజేంద్ర, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

*కొత్తగూడ మే 23 ప్రభాత వా*

సైబర్ నేరాలపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఏ ఎస్ ఐ సదానందం అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ పోలారం పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యాక్రమంలో నాలుగవ రోజు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో యువత ఎక్కువ సమయం గడుపుతున్న ఈ రోజుల్లో సైబర్ నేరగాళ్ళు సోషల్ మీడియా వేదికగా, సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అగత్యాలను ఆధిగమించేందుకు అత్యవసర సమయంలో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం ఎం ఈ ఓ లు గుమ్మడి లక్షి మ్ర నారాయణ, రమాదేవి, కానిస్టేబుల్ శ్రీధర్, ఆర్పీలు శ్రీనివాస్, సంపత్ రావు, కృష్ణ, ఆదినారాయణ, అరుణ, లక్షి మ్ర, సౌజన్య, స్వర్ణలత, రాంచందర్, రాము, సంపత్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# యువ రక్తంతో పార్టీ బలోపేతం

## కాంగ్రెస్ ప్రాజెక్టును కూల్చదు నిర్మిస్తుంది

## కాళేశ్వరంపై కేటీఆర్ మాటే పిటిషన్: మంత్రి పొన్నం

*భీమదేవరపల్లి మే 22 (ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో యువ రక్తంతో పార్టీని బలోపేతం చేస్తామని మంత్రి పొన్నంప్రభాకర్ అన్నారు. శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశం ప్రైవేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ కార్యక్రమంల హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే నాయుడు రాజేందర్రెడ్డి పీసీసీ పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పోన్నం మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు కొనసాగిస్తూ కొత్త పథకాలు అమలు చేస్తున్నామని ఆర్థిక ఇబ్బందులు ఉన్న క్రమశిక్షణతో అహర్నిశలు ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులు కష్టపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్న ప్రతి పేదవాడికి అందజేస్తున్నామని అన్నారు. నియోజవర్గంలోని అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాబోవు ఎన్నికల్లో ధైర్యంగా మండలంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపు కోసం నాకన్నా ఎక్కువ కష్టపడడానికి సంసిద్ధంగా ఉండాలని ధైర్యంగా గళ్ళ ఎగరేసే కార్యక్రమాలుకార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బాంబులు పెట్టారని పిటిషన్ గా తీసుకొని సిబిఐ చేత విచారణ చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రాజెక్టులను నిర్మిస్తుంది కానీ కూల్చదు మనీ ధ్వజమెత్తారు. అనంతరం గ్రామ మండల బ్లాక్ అనుబంధ సంఘాల దరఖాస్తులను పిసిసి నాయకులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, మే 23 (ప్రభాతవార్త) :*

రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూనె ముంతల యాదగిరి మృతి చెందగా శుక్రవారం



స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ మృతుడి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జి వై.కుమార్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండలం మాజీ అధ్యక్షులు పెండ్లి మల్లారెడ్డి, మండల కన్వీనర్ విజయ్, గ్రామ అధ్యక్షులు పెదగోని యాదగిరి, మాజీ ఎంపిటిసి దున్నపోతుల సత్తయ్య, రాసమల్ల కొమురయ్య, పెండ్లి భూపాల్, జీడికంటి శ్రీనివాస్, పెద్దగోని రాజు, ఎడ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల సదనం నుండి అమెరికకు దత్తత

*ప్రభాతవార్త సుబేదారి:*

చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది, సంబంధిత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మోనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు



# శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

## - ముస్లిం డెవలప్మెంట్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జమాల్షరీఫ్

*జనగామ కల్చరల్, మే 23 (ప్రభాతవార్త) :*

ముస్లింలు ఎవరు కూడా ఆవులను వధించి బక్రీద్ పండుగను జరుపుకోవద్దని జనగామ జిల్లా ముస్లిం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ జనగామ జిల్లా ముస్లిం సోదరీ సోదరులకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా జమాల్షరీఫ్ మాట్లాడుతూ ఆవుబలి నిషేధ చట్టం అమల్లో ఉన్నందున ముస్లిం సోదరులందరూ కూడా చట్టప్రకారం నడుచుకోవాలని కోరారు. ప్రభుత్వం విధించిన చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆవు మాంసాన్ని విక్రయించినా, కొనుగోలు చేసినా, వధించిన చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. కాబట్టి ముస్లిం సోదరులు మరో మతం పూజించే జంతువులను వధించి వారి మనోభావాలను దెబ్బతీయ వద్దని కోరారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను జరుపుకోవాలని జమాల్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

## ..కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

ఈ నెల 25వ తేదీన జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన జరిగే యూపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. రెండు పరీక్షలు నిర్వహణ దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 25వ ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ను 4141 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. యూపీఎస్సీ పేర్కొన్న నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అదేవిధంగా ఈనెల 25వ తేదీన గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష ఉంటుందన్నారు. 132 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణ కు హనుమకొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, యూపీఎస్సీ అధికారి కేశ్ రామ్ మీనా , ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

